# దేశంలో బిజెపికి తిరుగులేదు

హైదరాబాద్, ఏ రాష్ట్రంలో అయినా, ఏ పార్టీలో అయినా కుటుంబ పాలన అంతమవుతుందని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు తెలిపారు. వచ్చే 30 నుంచి 40 ఏళ్ల పాటు బీజేపీనే దేశంలో అధికారంలో ఉంటుందని, ప్రతిపక్షాన్ని ఇప్పటికే ప్రజలు మూలన కూర్చోబెట్టారని విమర్శించారు. కుటుంబ పాలన, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై ప్రజల్లో చర్చ జరుగుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయాల్లో కుటుంబ రాజకీయాలు, జాతి, కులమత ప్రాంత వాదాలను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. పనితీరు ఆధారిత పాలన, అభివృద్ధితో కూడిన పాలనపైనే బీజేపీ రాజకీయం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రధాన మంత్రి మోదీ ఫోబియా పట్టుకుందని విమర్శించారు. పార్టీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని కాంగ్రెస్ సభ్యులు పోరాడాలని అన్నారు. సబ్ కే సాత్ సబ్ కా వికాస్ అన్నదే తమ పార్టీ నినాదం అందుకు అనుగుణంగానే నిర్ణయాలుంటాయన్నారు. కుటుంబ పాలన, అవినీతి సర్కార్ ను ప్రజలు క్షమించరని నేతలు


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :119 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 04-07-2024 | పేజీలు:4 వెల: 2.00


## హథ్రాస్ తొక్కిసలాటలో 121కి చేరిన మృతుల సంఖ్య




హథ్రాస్: ఉత్తరప్రదేశ్‌లోని హథ్రాస్‌లో బోలే బాబా సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాట (హత్రాస్ స్టాంపేడ్)లో ప్రవేశపెట్టిన వారి సంక్య 121కి చేరింది. ఆ ఘటనలో గాయపడ్డవారి సంఖ్య 28గా నమోదు అయ్యింది. హథ్రాస్ విషాదం పట్ల ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ సీరియస్ అయ్యారు. తొక్కిసలాటకు కారణమైన వారిని శిక్షించనున్నట్లు ఆయన చెప్పారు. అయితే ఇవాళ దర్యాప్తులో భాగంగా ఫోరెన్సిక్ నిపుణులు తొక్కిసలాట జరిగిన ప్రాంతంలో ఆధారాల కోసం గాలిస్తున్నారు. అలీఘడ్‌లోని ఎస్పీ అమృత్ జెయిన్ జిల్లా మాట్లాడుతూ.. హథ్రాస్ నుంచి 38 మంది మృతదేహాలు వచ్చినట్లు చెప్పారు. ఆ 36 మృతదేహాల'ను గుర్తించినట్లు వెల్లడించారు. న్యాయపరమైన ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఆ మృతదేహాలను వారి కుటుంబాలకు పంపినట్లు ఆయన చెప్పారు. గుర్తు తెలియని మృతదేహాల ఫోటోలను సమీప జిల్లాలకు పంపినట్లు అధికారులు వెల్లడించారు. హథ్రాస్ తొక్కిసలాట ఘటన పట్ల సీబీఐ దర్యాప్తు చేపట్టాలని అలహాబాద్ హైకోర్టులో అడ్వకేట్ గౌరవ్ ద్వివేది పిల్ దాఖలు చేశారు. ఘటన జరిగిన ప్రాంతం వద్ద డాగ్ స్క్వాడ్‌తో ఫోరెన్సిక్ నిపుణులు సెర్చ్ చేస్తున్నారు. మరోవైపు మెయిన్‌పురి జిల్లాలో ఉన్న బోలే బాబాకు చెందిన రామ్ కుటీర్ ఛారిటబుల్ ట్రస్టు ఆశ్రమానికి భక్తులు వచ్చిపోతున్నట్లు డిప్యూటీ ఎస్పీ సునీల్ కుమార్ తెలిపారు. ఆశ్రమానికి రాకుండా ఎవర్నీ ఆపడం లేదు. ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వర్తించిన వారిపై భారతీయ న్యాయ సంహిత చట్టంలోని 105, 110, 126(2), 223, 238 సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ కార్య క్రమానికి ముఖ్య సేవదార్‌గా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్‌పై కేసు బుక్ చేశారు. బోలే బాబా ఆశ్రమంలో ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

## మరో చేనేత కార్మికుడు ఆత్మహత్య.. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హ'త్యే : కేటీఆర్

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనా వైఫల్యం వల్లే సిరిసిల్లలో మరో చేనేత కార్మికుడు ఆత్మహత్యాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి లేక ఉరి వేసుకుని పల్లె యాదగిరి అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో చేనేత రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేనేతకు అందించిన చేయూతను అర్థాంతరంగా నిలిపివేయడంతోనే ఈ రంగంలో మరణమృదంగం మోగుతోందని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో పదేళ్ల తరువాత మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి, మళ్లీ సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం త'లెత్తింద'ని కొద్ది రోజుల క్రితం కేటీఆర్ సంగ'తి తెలిసిందే. గత ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, నేతలకు ఆర్డర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిన కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో అందిన ప్రతిదానిని



వెంటనే ప్రభుత్వం అమలు చేయాలి. కేవలం గత ప్రభుత్వంపై కక్షతో నేతన్నల ప్రాణాలు బలిపెట్టవద్దు. గతంలో నేతలకు తమ పార్టీ, ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ ఈ ఏడాది జూన్ 24వ తేదీన సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

## పోలవరంపై ఇక నాన్చివేత కుదరదు

విజయవాడ,జూలై3: పోలవరం పూర్తి చేయడానికి ఉమ్మడి ఆంధ్రాలో మొదలైన ప్రయత్నాలు నేటికి కూడా సాకారం కాకపోవడం దారుణం కాక మరోటి కాదు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం ఇద్దరి వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ హయాంలో దీనిపై ప్రయత్నాలు జరిగాయి. విభజన తరవాత కేంద్రం దీనిని చేపడతామని ప్రకటించింది. అయితే పదేళ్లు దాటినా పోలవరం అడుగు ముందుకు పడలేదు. జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో పోలవరాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారు. జాతీయ ప్రాజెక్టుగా దీనిని పూర్తి చేయించడంలో కేంద్రం కూడా నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీనిపై మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ గతంలోనే సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బతికి ఉండగా పోలవరం పూర్తికావడం అసాధ్యమన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను ఆదుకోవాల్సిన అసవరం ఉంది. కేందప్రభుత్వ నిధులతో జాతీయ ప్రాజెక్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు ముందుకు సాగుతాయన్న భరోసా ఇప్పుడు బలపడింది. సిఎంగ చంద్రబాబు రావడంతో ఇప్పుడు ఆయన ప్రతిష్టాత్మమకంగా దీనిని చేపట్టారు. పోలవరం ప్రాజెక్టు వ్యయ అంచనా ప్రస్తుతానికి 55,657 కోట్ల రూపాయలకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదాను ప్రకటించిందేగానీ పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయడంలేదని, ఏపీ ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను కూడా కేంద్రం రియంబర్స్ చేయడం లేదని, దాంతో ప్రాజెక్టు నిర్మాణాలన్నీ నత్తనడకన సాగుతున్నాయని కొందరు ఇంజనీరింగ్ అధికారులే అంగీకరిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ సుమారు 25వేల కోట్ల రూపాయల వరకే ఖర్చు చేశారని, ఇంకనూ 31 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి ఉందని తెలిపారు. సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఇది ప్రధాని చర్చ కానుంది. దీనికి నిధుల కేటాయింపుపై కేంద్రాన్ని కోరే అవకాశాలు ఉన్నాయి. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఏపీకి రావాల్సి ఉందని, ఆ నిధులను కేంద్రం విడుదల చేయడంలేదని తెలిపారు. ఇలా ఏపీ ప్రభుత్వ కేటాయింపులు తక్కువగా ఉండటం, అటు కేంద్ర ప్రభుత్వం కూడా రియంబర్స్ చేయాల్సిన నిధులను కూడా ఇవ్వకుండా తాత్సారం చేస్తుండటంతోనే నిర్ణీత గడువులోగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు పూరతి చేయలేక పోయారు. ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిర్దేశించుకొన్న కాలపరిమితి ని 2005 నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు మార్చుకొంటూ పోయారని నీటిపారుదల



శాఖలోని కొందరు సీనియర్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. అంతేగాక ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయ అంచనాలను కూడా అయిదుసార్లు పెంచుకొంటూ పోయారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయహోదాను కల్పించిన తర్వాత కూడా మూడు సార్లు వ్యయ అంచనాలను సవరించాల్సి వచ్చింది. దీంతో పోలవరంపై రాజకీయంగా అనేక విమర్శలు, తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎపి ప్రభుత్వానికి పోలవరం ప్రాజెక్టు ఒక ఎటిఎం మాదిరిగా మారిపోయిందని కూడా వ్యాఖ్యానించి సంచలనం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు, ఆ ప్రాజెక్టు వ్యవహారాలన్నింటినీ తాము నిశితంగా పరిశీలిస్తున్నామని ఆ ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. ఇంతటి భారీ నిర్మాణాలను చేపట్టాలంటే జీవనది అయిన గోదావరికి వరదలు లేని సమయంలో సాధారణంగా ఉండే కొద్దిపాటి ప్రవాహాన్ని కూడా దారి మళ్ళించి నిర్మాణాలు చేపట్టాలని వివరించారు. అయితే అందులో కేవలం స్పిల్‌వే మాత్రమే పూర్తయ్యింది. మిగతా స్పిల్ ఛానెల్, అప్రోచ్ ఛానెల్, కనెక్టివిటీలు పూర్తికానేలేదు. అంతేగాక భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలను పూర్తి చేయడానికి మరో నాలుగు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాల్సి ఉందని, నిధుల కొరత సమస్య తీవ్రంగా ఉండటంతో భూసేకరణ, నిర్వాసితుల కాలనీల నిర్మాణాల జోలికి వెళ్ళడంలేదని వివరించారు. ఇలా సమస్యల సుడిగుండంలో పోలవరం ప్రాజెక్టు ఉందని, నిర్ణీత గడువులో పూర్తి చేయడం సాధ్యంకాదని గత ప్రభుత్వం చేతులెత్తేసింది. ఈ క్రమంలో సిఎం చంద్రబాబు మళ్లీ కంకణం కట్టుకున్నారు. మూడేళ్లలో పూర్తి చేస్తామని అన్నారు. కేంద్రం సహకరిస్తే పనులు వేగం పుంజుకుంటాయి.

## పదవికి విరమణ ఉంటుంది.. ప్రజాసేవకు విరమణ ఉండదు



మెదక్ : ప్రజా జీవితంలో పదవికి విరమణ ఉంటుంది.. కానీ ప్రజాసేవకు విరమణ ఉండదు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. నాయకుడు అనే వాడు నిత్యం ప్రజల్లోనే ఉండాలని ఆయన సూచించారు. దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఆయా మండలాలు, గ్రామాల అభివృద్ధికి ఐదేండ్లతో పాటు కష్టపడి పని చేసిన మీరంతా పదవీ విరమణ పొందుతున్న సందర్భంలో మిమ్మల్ని కొత్త ప్రభాకర్ రెడ్డి సన్మానించడం గొప్ప విషయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ మంచి మెజార్టీ తీసుకొచ్చినందుకు దుబ్బాక ప్రజలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్రభాకర్ గెలుపునకు అద్భుతంగా కృషి చేశారు. పదవికి విరమ'ణ ఉంటుంది. కానీ ప్రజా సేవకు విరమణ ఉండదు. రేపట్నుంచి మాకేం సంబంధం లేదు అనుకోకండి. మీరు తప్పకుండా మండ లాలు, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని హరీశ్‌రావు ఉన్నారు. మీలో చాలా మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో ఆపరేటివ్ చైర్మన్లు అవుతారు. మీ సేవ'లను పార్టీ ఉపయోగి స్తుంది. సముచితమైన స్థానం కల్పిస్తాం. గెలుపోటములు రాజకీయాల్లో ఉంటాయి. ఓటమి తర్వాత తప్పకుండా గెలుపు వస్తది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## తమిళ అసెంబ్లీ తీర్మానాన్ని స్వాగతించిన విజయ్

చెన్నై,జూలై3: నీట్‌ను రద్దు చేయడంతో పాటు, నీట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తమిళనాడు అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని నటుడు తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ స్వాగతించారు. నీట్ అవసరం లేదని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా వైద్య సీట్ల భర్తీ కోసం నిర్వహించే నీట్‌యూజీ-2024 పరీక్ష నిర్వహణపై దేశవ్యాప్తంగా గందరగోళం నెలకొంది. అదే సమయంలో పేపర్ లీక్ ఘటనలు వెలుగులోకి రావడం దుమారం రేపింది. దీనిపై చర్చ జరపాలని పార్లమెంట్‌లో విపక్షాలు పట్టుబడు తున్నాయి. ఈ పరిణామాల మధ్య ప్రముఖ నటుడు, 'తమిళగ వెట్రి కళగం' అధినేత విజయ్ తొలిసారి స్పందించారు. నీట్ పరీక్షపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు. అది ఈ దేశానికి అవసరం లేదు. నీట్ నుంచి మినహాయింపు ఒక్కటే పరిష్కారం. ఆ పరీక్షకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నాను. తమిళనాడు ప్రజల భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రాన్ని కోరుతున్నాను. విద్యను ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు తీసుకురావాలి. తాత్కాలిక పరిష్కారంగా రాజ్యాంగాన్ని సవరించి 'ప్రత్యేక ఉమ్మడి జాబితా'ను తయారుచేయాలి. దానికింద విద్య, ఆరోగ్యాన్ని చేర్చాలని సూచించారు. ఇటీవల తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించింది. వైద్యసీట్లను భర్తీ చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని, మునుపటిలా 12వ తరగతి మార్కుల ఆధారంగా సీట్లు కేటాయింపులు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టగా అధికారపక్షంతోపాటు విపక్ష నేతలు



కూడా ఆమోదం తెలిపారు. నీట్ పరీక్ష వద్దని తమిళనాడు పదేపదే చెబుతోందని ఆ సందర్భంగా గుర్తు చేసిన డీఎంకే ఎంపీ కనిమొళి.. నీట్ నిర్వహణలో డొల్లతనం బయటపడిందన్నారు. ఈ పరీక్ష వల్ల విద్యార్థులు ఎంతో కోల్పోతున్నారని పేర్కొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో మే 5న నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 4,570 కేంద్రాల్లో దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. అయితే.. 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం. అంతేకాకుండా ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన పలువురు విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు రావడం అనుమానాలకు దారితీసింది.

## అవిశ్వాసం వేళ బీఆర్ఎస్ కు మరో షాక్...



ఆదిలాబాద్: ఆదిలాబాద్ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ తో పాటు అదే పార్టీకి చెందిన మరో కౌన్సిలర్ ఇమ్రాన్ బుధవారం కాంగ్రెస్ గూటికి చేరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీపై ఈనెలలో అవిశ్వాస సమావేశం నిర్వహించేందుకు కలెక్టర్ తేదీ ఖరారు చేయగా, అనూహ్యంగా భుక్తాపూర్ (45) వార్డు సీనియర్ కౌన్సిలర్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, అదే పార్టీకి చెందిన కౌన్సిలర్ ఇమ్రాన్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గులాబీ పార్టీలో కౌన్సిలర్ల వరుస రాజీనామాలు, వెంటనే కాంగ్రెస్ లో చేరిపోవడం లాంటి పరిణామాలు ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. ఇటీవల వారం రోజుల కిందటే నలుగురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరగా, బుధవారం మరో ఇద్దరు సీనియర్ కౌన్సిలర్లు అదేబాటలో కాంగ్రెస్ గూటికి వెళ్లడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

అవిశ్వాసంపై సన్నగిల్లిన ఆశలు..

బీఆర్ఎస్,బిజెపి కౌన్సిలర్ల సంతకాలతో వైస్ చైర్మన్ జహీర్ రంజానీ పై అవిశ్వాసం ప్రతిపాదిస్తూ జూన్ 19న కలెక్టర్ కు నోటీస్ అందించారు. ఈనెల 18న అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ నోటీసు జారీ చేయగా, కౌన్సిలర్ల పార్టీ ఫిరాయింపులు బీఆర్ఎస్ లో కలకలం రేపుతున్నాయి. 24మంది సంఖ్యాబలం ఉన్న గులాబీ పార్టీలో వారం రోజుల్లోనే ఆరుగురు కౌన్సిలర్లు పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకోగా, మరో ఇద్దరు కౌన్సిలర్లు రెండు రోజుల్లో కాంగ్రెస్ లో చేరుతారనీ ప్రచారం సాగుతోంది. బీజేపీ మద్దతుతో అవిశ్వాసం నెగ్గుతుందని భావిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి వరుస వలసలు ఆందోళన కలిగిస్తున్నాయి.

### తలలో పెన్ను గుచ్చుకుని చిన్నారి మృతి

భద్రాద్రి కొత్తగూడెం,జూలై3:మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. అప్పటి వరకు తమముందు ఎంతో ఆనందంగా ఉన్న వారు హఠాత్తుగా మరణిస్తుంటారు. అలాంటి ఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. ఎంతో శ్రద్ధగా చదువుకుంటున్న ఓ చిన్నారి.. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. భద్రాచలం సుభాష్‌నగరంలో విషాదం చోటు చేసుకుంది. ఐదేళ్ల చిన్నారి ప్రాణం తీసింది పెన్ను. చిన్నారి రియాన్షిక తలలో పెన్ను గుచ్చుకోవడంతో దుర్మరణం చెందింది. మంచంపై కూర్చొని రాసుకుంటున్న సమయంలో పాప ప్రమాదవశాత్తు కిందపడింది. ఈ క్రమంలో అక్కడే ఉన్న ఓ పెన్ను చిన్నారి కణితి వద్ద తలలో దిగింది. దీన్ని గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే పాపను భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. అయితే రియాన్షిక పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు ఖమ్మంకు తరలించారు. అయితే చికిత్స జరుగుతుండగా చిన్నారి కన్నుమూసింది. పాప రియాన్షిక అకాల మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కళ్ల ముందు ఆడుతూ తిరిగిన తమ చిన్నారి ఇక లేదని తెలిసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

## మూడో ఆర్ధిక వ్యవస్ధగా భారత్: మోదీ




న్యూఢిల్లీ, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం రాజ్యసభలో బదులిచ్చారు. విపక్షాల నిరసనల మధ్య ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగించారు. రాబోయే ఐదేండ్లలో పేదరికంపై పోరాటంలో విజయం సాధిస్తామని చెప్పారు. గత పదేండ్ల అనుభవాలతో తాను ఈ మాట చెబుతున్నానని అన్నారు. ఈ ఐదేండ్లలో మరిన్ని కీలక నిర్ణయాలు ఉంటాయని అన్నారు.

భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే నాటికి ఆ ప్రభావం అన్ని రంగాలపై ఉంటుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా కాంగ్రెస్ తీరు మారలేదని ఎద్దేవా చేశారు. 140 కోట్ల మంది ప్రజలను విపక్షాలు అవమానిస్తున్నాయని. రాజ్యాంగం వల్లే తనలాంటి వారు పార్లమెంట్ వరకూ రాగలిగారని పేర్కన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ. 60000 కోట్ల వరకు రుణాలు మాఫీ చేసినా లబ్ధిదారుల జాబితాలో చిన్న, సన్నకారు రైతుల పేర్లు చేర్చబడలేదు.

సభ నుంచి విపక్షాల వాకౌట్

రాజ్యసభలో ప్రధాని ప్రసంగానికి విపక్షాలు అడుగడుగునా అడ్డుతగిలాయి. విపక్ష నేత మాట్లాడేందుకు అనుమతించకపోవడాన్ని నిరసిస్తూ సభ్యులు గందరగోళం సృష్టించారు. విపక్ష నేత మాట్లాడేందుకు అనుమతించాలని నినాదాలు చేస్తూ ప్రధాని ప్రసంగానికి అడ్డుతగిలారు. పాలక పక్ష తీరును నిరసిస్తూ విపక్ష ఎంపీలు నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. విపక్షాలు దిగువ సభఔన్నత్యాన్ని దిగజారుస్తున్నారని ప్రధాని మోదీ ఆరోపించారు. సభను విపక్షాలు అవమానించడం తగదని, వారి తీరు మారకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అసత్యాలను ప్రచారం చేసే వారికి నిజాన్ని వినే ధైర్యం లేదని దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చర్చల్లో వారు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంటే వినే ధైర్యం వారికి లేకపోయిందని ఎద్దేవా చేశారు.

## సంపాదకీయం

**గురువారం 04-07-2024**

# మనసులేని మాటలు...

ప్రధాని మాట్లాడుతున్న మనసులో మాటలు ఎవరివి? ప్రజలు ఎన్నుకున్న ప్రధానమంత్రివా? లేక నరేంద్ర దామోదరదాసు మోడీవా? అర్థం కావడం లేదుప్రధాని మాట్లాడుతున్న మనసులో మాటలు ఎవరివి? ప్రజలు ఎన్నుకున్న ప్రధానమంత్రివా? లేక నరేంద్ర దామోదరదాసు మోడీవా? అర్థం కావడం లేదు. అవి కేవలం మోడీ మాటలే అయితే సమస్యే లేదు. ఆయన 140 కోట్ల మందికి ప్రతినిధి అయితే ఆయన మనసు నుండి రావాల్సిన మాటలు ఇవి కావు. ఈ దేశ ప్రధానిగా ప్రజలకు ఒక నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. భావోద్వేగ భాషకు, ఆవేశం ఉట్టిపడే హావభావాలకు పెట్టింది పేరు మన ప్రధానమంత్రి%ొ% మోడీ వక్తృత్వ పటిమ నిజంగానే గొప్పది. గొంతు చించుకుని మాట్లాడే మోడీ ''మన్ కీ బాత్'' ప్రసంగాలలో మాత్రం చాలా మంద్రంగా మాట్లాడతారు. ఆ ప్రసంగాలలో సారం కన్నా ప్రసంగించే తీరుకే అధిక ప్రాధాన్యత. ఆదివారంనాటి మన్‌కీ బాత్ 111వ ఎపిసోడ్‌లో ప్రధాని జాతీయ అంతర్జాతీయ విషయాలు అనేకం మాట్లాడాయి. కానీ, ప్రజా సమస్యల ప్రస్తావన లేకపోవడం అందులో శోచనీయం.చాలా చిన్న చిన్న విషయాలు కూడా మహా నాటకీయంగా చెప్పగల నేర్పరి మన ప్రధాని. 'కర్తుంబి గొడుగులు' తయారు చేసే గిరిజన సోదరీ మణుల గురించి ఆయన మన్‌కి బాత్‌లో మాట్లాడుతున్నారు%ొ% మణిపూర్ గిరిజనుల గోడుపట్టని ప్రభుత్వం ఇతనిదేనా?అనిపిస్తుంది! ఆల్ ఇండియా రేడియో సంస్కృత బులెటిన్ ప్రసారమై 50 ఏండ్లు పూర్తి చేసుకుందన్న వారి పలుకుల్లో రానున్న రోజుల్లో వేదాధ్యయనం తప్పనిసరన్న ఆయన అంతరంగమే బోధ పడుతోంది. టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్‌లో భారత క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శనను చారిత్రాత్మకంగా శ్లాఘించడం, టోక్యో ఒలిం పిక్స్‌లో మన ప్రదర్శనకు పులకించిన ఆనందాన్ని పంచుకున్న ప్రధాని%ొ% ఢిల్లీ వీధుల్లో పోరాడి అలసిపోయిన రెజ్లర్ల గురించి ఎందుకు మాట్లాడలేదో వివరిస్తే బాగుండేది. అయినా ఆయనదంతా 'వన్ వే ట్రాఫిక్' విన్యాసం కదా! ఇవన్నీ అడిగే వారెవరూ, అడుగు దామన్నా అవకాశమెక్కడిది?అరకు ఏజెన్సీలో పండించే ప్రత్యేక కాఫీ గురించి ఆయన దేశానికి చెబుతుంటే ఆ రాష్ట్రాన్ని ప్రత్యేక హోదాకు దూరం చేసే ఎత్తుగడ అన్న సంగతే మనం గుర్తించలేము. చివరకు కాఫీ పండించే గిరిజన రైతులకు గిట్టుబాటు ధర, భరోసా కల్పించడంలో తన వైఫల్యాల గురించి చెప్పకుండా చాలా చాకచక్యంగా వ్యవహరించారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు' మరి అదే నోటితో ఈ దేశంలో భద్రతలేని ఆడబిడ్డల బతుకుల గురించి కూడా ప్రస్తావించాలి కదా ? 'మనందరి జీవితంలో తల్లికి అత్యున్నత స్థానం ఉంది' అని చెప్పిన పెద్దమనిషి ఆ అమ్మల జీవితాలకు ఏం భరోసా ఇచ్చారు? చిత్తశుద్ధి, ఆచరణ లేకుండా ఎన్ని నినాదాలు ఇచ్చినా ఏం ఉపయోగం?జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో శ్రీనగర్‌లో యోగా దినోత్సవం నాడు తన యోగ నిద్రాపారవశ్యం గురించి చెప్పారు కానీ, ఆ మాయ నిద్ర వీడితేనే కదా దేశంలో సామాన్యుల పరిస్థితి తెలిసేది. యోగా దినోత్సవాన్ని కూడా ఒక ప్రచార విన్యాసంగా ఎన్నికల కోసం ఉపయోగించుకోవడం వీరికే చెల్లుతోంది. ప్రపంచంలోని 24 మంది ప్రముఖ కవుల విగ్రహాలను తుర్క్ మెస్థాన్ అధ్యక్షుడు ఆవిష్కరించిన విషయాలు చెప్పిన నాయకునికి. భావి భారత పౌరుల జీవితాల గురించిన ఆలోచన దేశ మనసులో లేకపోవడం కడు విచారకరం అంటూ ఆ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.ప్రపంచంలో ఏ దేశంలోనూ ఏ నాయకుడూ మా నాయకుడికి సరిపోరని వత్తాసు పలికే గోడీ మీడియా మచ్చుకైనా వారి పాలనలో బయటపడిన స్కాముల గురించి ప్రస్తావించలేదు. ప్రజాస్వామ్య దేశంలో పాలకుల మనసులో మాటలు ప్రజలు వినడమే కాదు. ప్రజల మన సులో మాటలు కూడా పాలకులు వినగలగాలి. కానీ, మన ప్రధాని మోడీ గారిదంతా 'వన్ వే ట్రాఫికే' తప్ప ఎన్నడూ ప్రజా సమస్యలు తెలుసుకున్న పాపాన పోలేదు. అనేకానేక జాతీయ, అంతర్జాతీయ ఘటనలపై మన్ కీ బాత్‌లో లెక్చ ర్లిచ్చే మోడీ, నీట్, నెట్‌లపై మూగనోము ఎందుకు పట్టారని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. కనీసం నష్టపోయిన విద్యార్థులకు ఓదార్పు మాటలు చెప్పడానికి కూడా ప్రధానికి నోరు రాలేదు. ప్రజల ప్రస్తావన లేని, వారి సందేహాలకు జవా బులు దొరకని కార్యక్రమమేదైనా ప్రజల మన్నన పొంద జాలదు. ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టిన వారి వెనకటి బుద్ధి మారలేదు. 'మన్‌కీ బాత్'లో వినసొంపైన ప్రసంగాలు, నీతి బోధలు తప్ప. ప్రజా సమస్యల ప్రస్తావనే ఉండదు. ఇదంతా 'పులి-బాటసారి' కథ బాపతే.

# మూడు క్రిమినల్ చట్టాలు

# 'గందరగోళం'గా ఉన్నాయని కొందరు నిపుణులు ఎందుకు అంటున్నారు

న్యూఢిల్లీ,అనేక బీజేపీయేతర రాష్ట్రాలు, పౌర సమాజం, న్యాయ నిపుణులు లేవనెత్తుతున్న ప్రశ్నల మధ్య మూడు క్రిమినల్ చట్టాలు జులై 1 నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. ఇండియన్ పీనల్ కోడ్, 1860 (ఐపీసీ) స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 2023

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 (సీఆర్పీసీ) స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) 2023

ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872 (ఐఈ చట్టం) స్థానంలో భారతీయ సాక్ష్య అధినియమ్ (బీఎస్ఏ) 2023

ఈ కొత్త చట్టాలు అమల్లోకి వచ్చినా, జూన్ 30 వరకు జరిగిన నేరాలకు సంబంధించి పోలీసు విచారణ, కోర్టులు పాత చట్టాల ప్రకారం పనిచేస్తాయి.ఇప్పుడు ఏకకాలంలో రెండు రకాల చట్టాల ప్రకారం పని జరుగుతుంది.

ఈ చట్టాల పేరును కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు - ఈ చట్టాల పేర్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 348ని ఉల్లంఘిస్తున్నాయని, దీని కింద చట్టాల పేర్లు ఆంగ్లంలో ఉండాలని అంటున్నాయి.ఈ మూడు చట్టాలపై ఇలాంటి అనేక అభ్యంతరాలు, ప్రశ్నలు తలెత్తుతున్నా కేంద్రం వాటిని పట్టించుకోవడం లేదు. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్, తమిళనాడు ముఖ్యమంత్రులు ఈ చట్టాన్ని వెంటనే అమలు చేయవద్దని డిమాండ్ చేశారు.ఈ మూడు కొత్త చట్టాల అధ్యయనానికి అధికారిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన రాష్ట్రాలలో కర్ణాటక ఒకటి.ఆ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి హెచ్.కె. పాటిల్ నేతృత్వంలోని కమిటీ గత ఏడాది కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఒక నివేదికను సమర్పించగా, హోం మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సూచనలను కోరింది.పాటిల్ బీబీసీతో మాట్లాడుతూ "మా సూచనలకు కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు." అన్నారు.కర్ణాటక కమిటీ వలసవాద చట్టాల నుంచి స్వేచ్ఛ పేరుతో ఈ చట్టంలోని అనేక నిబంధనలలో 'నామమాత్రపు, తాత్కాలిక' మార్పులు చేశారని ఆరోపించింది.డీఎంకె అధికార ప్రతినిధి, న్యాయవాది మనురాజ్ షణ్ముగం బీబీసీతో మాట్లాడుతూ, "కేవలం బ్రిటిష్ వాళ్లు నిర్మించారన్న కారణంతో మీరు దాని పక్కనే మరో మరో రైల్వే ట్రాక్‌ను నిర్మించరు. కొత్త చట్టం వల్ల న్యాయవాదులు ఎక్కువగా ప్రభావితమవుతారు" అన్నారు.

కొత్త చట్టాలపై ఆందోళన ఎందుకు?

జాతీయ జెండా, జాతీయ గీతం, జాతిపిత మహాత్మా గాంధీని అవమానించడం భారతీయ న్యాయ సంహితలో నేరంగా పరిగణించరు.కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్.కె.పాటిల్ మాట్లాడుతూ, ''ఆత్మహత్యలను నేరంగా పరిగణించకుండా, నిరాహార దీక్షను నేరంగా పరిగణించడం దురదృష్టకరం. మహాత్మాగాంధీ నిరాహార దీక్ష చేసి సత్యాగ్రహం చేస్తేనే కదా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది" అన్నారు.దేశంలో అత్యాచారాలకు సంబంధించిన చట్టాలను లైంగిక వివక్ష లేకుండా రూపొందించాలని లా కమిషన్ 2000 సంవత్సరంలో సిఫార్సు చేసినా, వయోజన పురుషులపై లైంగిక దోపిడీకి కొత్త చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేవని కర్ణాటక నిపుణుల కమిటీ పేర్కొంది.భారతీయ న్యాయ సంహిత నుంచి %భ్రాజ% 377 ను పూర్తిగా తొలగించారు. కర్ణాటక ప్రభుత్వం దీనిపైనా అభ్యంతరం వ్యక్తం చేసింది, దీనిని ప్రకృతి విరుద్ధమైన సెక్స్‌కు ఉపయోగించుకుంటారని వాదించింది.సైబర్ నేరాలు, హ్యాకింగ్, ఆర్థిక నేరాలు, డబ్బు దాచడం, పన్ను రహిత దేశాల్లో డబ్బు డిపాజిట్ చేయడం, డిజిటల్ నష్టం కలిగించడం వంటి నేరాలను కొత్త చట్టంలో చేర్చలేదు.కొత్త చట్టాల అమలులో 'ప్రాథమిక ఆటంకాలు' ఉన్నాయని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హోంమంత్రికి లేఖ రాశారు.ఉదాహరణకు - భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 103లో, హత్యకు సంబంధించిన రెండు వేర్వేరు పద్ధతులకు సంబంధించి రెండు ఉపవిభాగాలున్నాయి, కానీ శిక్ష మాత్రం ఒక్కటే.భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలలో, "చాలా చోట్ల స్పష్టత లేదు, చాలా చోట్ల అవి పరస్పర విరుద్ధంగా ఉన్నాయి."సీఆర్పీసీ పేరును భారతీయ నాగరిక్ సురక్షా సంహితగా మార్చడంపై కర్ణాటక నిపుణుల కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది.క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో దర్యాప్తు, విచారణ, నేర విచారణకు సంబంధించిన చట్టాలు ఉన్నందున ఈ పేరు "తప్పుదోవ పట్టించేది"గా ఉ



ందని కమిటీ చెప్పింది. పరీక్షల్లో 'చీటింగ్'ను అరికట్టేందుకు తీసుకొచ్చిన కొత్త చట్టం వల్ల ఫలితం ఉంటుందా...

అసలు ఈ చట్టంలో ఏముంది?

పోలీసులకు మరిన్ని అధికారాలు

ఈ చట్టాలకు సంబంధించి లేవనెత్తుతున్న అతిపెద్ద అభ్యంతరాలలో ఒకటి పోలీసులకు మరిన్ని అధికారాలు కట్టబెట్టడం.బీఎన్ఎస్ఎస్‌లో ఎఫ్ఐఆర్ దాఖలు చేసి, ప్రాథమిక విచారణ జరిపేందుకు పోలీసులకు 14 రోజుల సమయం ఇచ్చారు.లలితా కుమారి వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు నిర్ణయానికి ఇది పూర్తిగా విరుద్ధం. ఫిర్యాదులో గుర్తించదగిన నేరం ఉంటే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు పేర్కొంది.అలాగే ఎవరినైనా అరెస్ట్ చేసే అధికారం హెడ్ కానిస్టేబుల్‌కు ఇవ్వడం, ఉగ్రవాదానికి పాల్పడినట్లు ఎవరిపైన అయినా ఆరోపణలు చేయడం ఆందోళన కలిగించే విషయాలని మానవ హక్కుల కార్యకర్తలు అంటున్నారు.

'కొత్త సెక్షన్లు రాజ్యాంగానికి లోబడి లేవు'

కర్ణాటక ప్రభుత్వ మాజీ న్యాయవాది బీటీ వెంకటేష్ బీబీసీతో మాట్లాడుతూ.."ఒక నిందితుడికి కానీ నేరస్థుడికి కానీ ఈమెయిల్ పంపడం, నిందితుడితో టీ తాగడానికి వెళ్లడం వంటి చిన్నచిన్న కారణాలతోనూ ఇప్పుడు కేసు పెట్టవచ్చు.రెండవ అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే, ప్రొసీజర్. ఎవరినైనా అదుపులోకి తీసుకుని 90 రోజుల పాటు తమ కస్టడీలో ఉంచుకునే హక్కు పోలీసులకు ఉంది.మీరు సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం)కు వ్యతిరేకంగా నిరసన తెలిపితే, మీరు ఉగ్రవాద చర్యలో పాల్గొన్నారని, దేశానికి వ్యతిరేకంగా కుట్ర పన్నారని ఆరోపించవచ్చు.భారతదేశ ఐక్యత, సమగ్రతకు వ్యతిరేకంగా మాట్లాడే లేదా నిరసన తెలిపే వారెవరిపై అయినా తీవ్రవాద అభియోగాలు మోపవచ్చు. దేశద్రోహాన్ని బీఎన్ఎస్‌లోని సెక్షన్ 152 కింద విస్తృత పరిధిలోకి తీసుకువచ్చారు" అని అన్నారు.మరికొన్ని చట్టాలను సవరించి, కొన్నింటిని ఒకే సెక్షన్ కిందకు తీసుకొచ్చారని ఆయన తెలిపారు. కానీ జోడించిన సెక్షన్‌లు రాజ్యాంగానికి లోబడి లేవని, అవి భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని వెంకటేష్ అన్నారు.

రాజకీయ సంకల్పం లేకపోవడం

కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు మినహా మరే ఇతర బీజేపీయేతర ప్రభుత్వాలు ఈ చట్టాలపై పెద్దగా వ్యతిరేకత వ్యక్తం చేయలేదు.కొత్త క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా ఐక్య ఫ్రంట్ ఏర్పాటు చేయడానికి బీజేపీయేతర పాలిత రాష్ట్రాల న్యాయ మంత్రుల సమావేశం నిర్వహించడానికి అవకాశం ఉన్నా వారు ఆ పని చేయలేదని కొందరు పేరు వెల్లడించడానికి ఇష్టపడని రాజకీయ నాయకులు అన్నారు.మరో కాంగ్రెస్ నాయకుడు డీఎంకే నేత స్టాలిన్‌తో ఏకీభవిస్తూ, కొత్త చట్టాల అమలుపై తగిన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే విద్యా సంస్థలతోనూ చర్చలు జరపాలని, ఎందుకంటే దీని వల్ల న్యాయ విద్యాసంస్థల్లోనూ సిలబస్ మారుతుందని అన్నారు.స్టాలిన్ తన లేఖలో, "న్యాయవ్యవస్థ, పోలీసులు, జైళ్లు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్స్ వంటి భాగస్వాముల సామర్థ్యాలను, ఇతర సాంకేతికతలను పెంపొందించడానికి తగిన వనరులు, సమయం అవసరం. ఈ చట్టాల నిర్వహణ, అమలు ప్రక్రియ భాగస్వాములతో, సంబంధిత వ్యక్తులతో సంప్రదించిన తర్వాతే జరుగుతాయి. ఈ పనిని తొందరపడి చేయకూడదు" అన్నారు."ఈ మార్పులతో పోరాడే రాజకీయ సంకల్పం మనకు లేదు. మనం చట్టపరమైన గందరగోళం వైపు దారి తీస్తున్నాం" అని ఒక నాయకుడు అన్నారు.

# నేషనల్ హైవే అధికారుల తీరుతో ఇక్కట్లు




ఖమ్మం :పెరిగిన రద్దీతో ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఓ వైపు రింగ్ రోడ్ల కోసం ఏర్పాట్లు జరుగుతుంటే.. మరోవైపు ఈ సమస్యను జఠిలం చేసే రీతిలో జాతీయ రహదారుల అధికారుల తీరు ఉంది. సూర్యాపేట నుంచి ఖమ్మం మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని దేవరపల్లి వరకు నిర్మించే నేషనల్ హైవే (ఎన్‌హెచ్365బీజీ)కు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఇచ్చే విషయంలో ఎన్‌హెచ్ అధికారులు మొండివైఖరి అవలంబిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.పక్క నుంచే వెళ్తున్నా ప్రయోజనం లేదు..ఖమ్మంలో అంతర్భాగంగా ఉన్న ధంసలాపురం పక్క నుంచే ఈ హైవే వెళ్తున్నా నగరంతో పాటు ఈ మార్గంలోనే ఉన్న చింతకాని, ముదిగొండ, బోనకల్ మండల వాసులకు దీనిపై ప్రయాణించే అవకాశం లేదు. కనీసం ఈ రోడ్డు నిర్మాణానికి భూములిచ్చిన ధంసలాపురం వాసులు సైతం ఈ రోడ్డు ఎక్కాలంటే పది కి.మీ తిరిగి రావాలి. ఖమ్మం నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ- అమరావతి వెళ్లాలన్నా ఇదే రూట్లో ప్రయాణించాలి. పైగా ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహించే ఖమ్మం, మధిర, పాలేరు నియోజకవర్గాలకు కూడా ధంసలాపురం వద్ద ఇచ్చే ఎంట్రీ- ఎగ్జిట్ పాయింట్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇవేవీ పరిగణనలోకి తీసుకోకుండా ఎన్‌హెచ్ అధికారులు మొండివైఖరి అవలంబిస్తుండటంతో ఈ మార్గంలో ప్రయాణించే వేలాది మంది ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.

డిజైన్ మార్చడంతో సమస్య..

మొదటి అలైన్‌మెంట్‌లో ఈ హైవేకి ఎంట్రీ- ఎగ్జిట్‌ను 16వ డివిజన్ ధంసలాపురం వద్ద కేటాయించారు. కాబట్టే ఈ గ్రామస్తులు రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చారు. రోడ్డు నిర్మిస్తుండగా ఏం జరిగిందో తెలియదు కానీ ఎన్‌హెచ్ అధికారులు ఆకస్మికంగా ఎంట్రీ- ఎగ్జిట్ పాయింట్లను మార్చారు. ఖమ్మం-బోనకల్ మార్గంలో ప్రవేశాన్ని రద్దు చేస్తూ రెండో డిజైన్ ఇచ్చారు. వెంటనే డిజైన్ మార్చాలని ఈ ప్రాంతవాసులు ఎన్‌హెచ్ అధికారులను కలిశారు. వారు వినకపోవడంతో అనాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పువ్వాడ అజరుకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి ఎంపీ నామ నాగేశ్వరరావును సైతం ఆశ్రయించారు. నామ నేషనల్ హైవే అధికారులతో మాట్లాడారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినా ఎన్‌హెచ్ అధికారులు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని తెలుస్తోంది. ఆ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో మళ్లీ ముగ్గురు మంత్రులతో పాటు ప్రస్తుత ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు మాట్లాడినా ఎన్‌హెచ్ అధికారుల వైపు నుంచి ఆశించిన స్పందన లేకపోవడంతో బాధితులు రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. డిజైన్ మార్చి ఎంట్రీ-ఎగ్జిట్ ఇవ్వకపోతే ఇటు చింతకాని మండలం వందనం, అటు ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు అంటే అటో పది, ఇటో పది కి.మీ దూరం తిరిగి ఖమ్మానికి రావాల్సి ఉంటుంది. దీనిపై ఎన్‌హెచ్ అధికారులు స్పందించి ఈ డిజైన్ మార్చి ఎంట్రీ-ఎగ్జిట్ ఇవ్వాలని నగరంతో పాటు ఈ మార్గంలోని వివిధ ప్రాంతాల వాసులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై వివరణ కోసం ప్రయత్నిస్తే ఎన్‌హెచ్ పీడీ అందుబాటులోకి రావడం లేదు.

పీడీ రాంగ్ డైరెక్షన్ ఫలితం

ఎన్‌హెచ్ పీడీ దుర్గాప్రసాద్ నేషనల్ హైవే అధికారులకు రాంగ్ డైరెక్షన్ ఇచ్చిన ఫలితమే ఈ సమస్య ఇంత జఠిలంగా మారింది. నిర్వాసితులకు ఎకరానికి ఇచ్చింది రూ.45 లక్షలు. ధంసలాపురం వద్ద ఎంట్రీ ఇస్తే రెండు ఎకరాల భూమి ఎన్‌హెచ్‌కు అవసరం ఉంటుంది. కానీ రూ.25 కోట్లు నష్టం వాటిల్లుతుందని పీడీపై అధికారులకు నివేదిస్తుండటం ఆశ్చర్యం గొల్పుతుంది.

మేడారపు వెంకటేశ్వర్లు, 16వ డివిజన్ కార్పొరేటర్

ఎగ్జిట్ ఇవ్వకపోతే తీరని ఇబ్బందులు

# విపక్షహోదా సీట్లను బట్టే వస్తుంది

విశాఖపట్టణం,అసెంబ్లీలో సభ్యుల సంఖ్యను బట్టి ప్రతిపక్ష హోదా ఉంటుందని.. అంతే తప్ప ఓట్లశాతం బట్టి ఉండదని సిపిఐ నేత నారాయణ స్పష్టం చేశారు. కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే ఇస్తే సరిపోదని.. అభివృద్ధి కూడా కావాలని నారాయణ అన్నారు. కేవలం డబ్బులు పందేరంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకపోవడం వల్లనే వైసీపీకి 11 స్థానాలు వచ్చాయన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత జగన్‌పై సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో స్పష్టమైన వైఖరి అవసరమని.. ఈ విషయాన్ని జగన్ తెలుసుకోలేక పోయారన్నారు. జగన్ న్యూట్రల్ స్టాండ్ తీసుకోవడం వల్లే వైసీపీ తీవ్రంగా నష్టపోయిందన్నారు. బీజేపీతో ఉంటే ఉన్నామని.. లేకపోతే లేమని జగన్ గట్టిగా చెప్పలేక పోయారన్నారు. న్యూట్రల్ స్టాండ్ వలన జగనే కాదని.. కేసీఆర్, నవీన్ పట్నాయక్ కూడా తీవ్రంగా నష్టపోయారన్నారు. బీజేపీతో కలిసి వెళ్లాలని.. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారని.. అది వాళ్ల వరకూ కరెక్టేనని నారాయణ అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించామన్నారు. జగన్ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందన్నారు. రుషికొండ భవనాలు నిర్మించేటప్పుడు ప్రతిపక్ష నేతలను అక్కడకు జగన్ సర్కార్ వెళ్లనీయలేదన్నారు. ఈ భవనాల్ని కూటమి ప్రభుత్వం ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగించాలని నారాయణ తెలిపారు. కూటమిలో పవన్ కళ్యాణ్ డైనమిక్ పాత్ర పోషించారన్నారు. పవన్‌కి మంచి సినిమా పాపులారిటీ ఉందని.. అది ఎన్నికల్లో ప్లస్ అయిందన్నారు. అందుకే పోటీ చేసిన అన్నిచోట్ల జనసేన గెలిచిందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వబోనని పవన్ ముందే చెప్పారని పవన్ అన్నారు. అదే నిజం చేశారిన అన్నారు.

# ఉద్యోగాల కల్పన..

హైదరాబాద్,వరుస ఎన్నికలతో కొంత ఆలస్యం అయినా.. తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త చెప్పే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. ప్రభుత్వ ఉద్యోగాలను పకడ్బందీగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం.. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని, జాబ్ క్యాలెండర్ విడుదలకు సిద్ధపడుతోంది. గతంలో లాగా తప్పులు జరక్కూడదన్న సంకల్పంతో సాగుతోంది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ఉద్యోగాల నియామక విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. నిరుద్యోగులు ఆ ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తిని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ వారిని సంతృప్తి పరిచేలా హామీలను ఇచ్చింది. అందుకు అనుగుణంగానే ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు అడుగులు వేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. లీకేజీలు, పరీక్షల నిర్వహణ లోపాల వల్ల అనేక పరీక్షలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రద్దయ్యాయి. ఈ నేపథ్యంలోనే రేవంత్ సర్కారు నిరుద్యోగుల్లో నెలకొన్న అపనమ్మకాన్ని పోగొట్టేలా చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకు టీజీపీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి కొత్త పాలక మండలి నియమించింది. పరీక్షల నిర్వహణను యుపిఎస్సి తరహాలో చేపట్టేలా కట్టుదిట్టమైన విధానాలను అనుసరిస్తోంది. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా యుపిఎస్సి చైర్మన్ తోనూ భేటీ అయ్యారు. ప్రభుత్వం కూడా టీజీపీఎస్సీ పరీక్షలపై కోర్టు వివాదాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తోంది.ఇప్పటికే అధికారులు అందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ దిశగా నిర్ణయం తీసుకోబోతున్నారు. అధికారులు కూడా జాబ్ క్యాలెండర్ కు సంబంధించి తుదిమెరుగులు దిగుతున్నట్లు చెబుతున్నారు. వారం రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసే అవకాశం ఉందని అధికార వర్గాల నుంచి సమాచారం అందుతోంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సి), తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్, ఇతర నియామక బోర్డులకు సంబంధించిన షెడ్యూల్ తో జాబ్ క్యాలెండర్ విడుదల అయ్యాక అధికారులు ఆ వివరాలను యూపీఎస్సీ, జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ, ఆర్ఆర్బి ఆర్ఆర్సి, బ్యాంకింగ్ వంటి ఇతర పోటీ పరీక్షల బోర్డులకు రాష్ట్రీయ కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు పంపనున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల ఉద్యోగాలకు టీజీపీఎస్సీ షెడ్యూల్ సమయంలో ఇతర పరీక్షల అడ్డంకులను తొలగించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర జాబ్ క్యాలెండర్ కూడా యూపీఎస్సీ వంటి సంస్థల షెడ్యూల్ ను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అక్టోబర్ లో గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ ను ప్రకటించారు. గ్రూప్-2 పరీక్షలను ఆగస్టులో నిర్వహించనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న నోటిఫికేషన్లను మినహాయించి పగడ్బందీగా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దుకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో చేసిన అప్పీల్ ను ఉపసంహరించుకుంది. పకడ్బందీగా గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించింది. ఇటీవల ప్రాథమిక కీ విడుదల కాగా, త్వరలో ఫలితాలు వెలువాడనున్నాయి. ఉద్యోగాలు నియామకాల విషయంలో గతంలో అడ్డంకిగా ఉన్న రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్ల విషయంలో కోర్టులు పలు తీర్పులను ఇచ్చాయి. ఆయా తీర్పులకు అనుగుణంగా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని అనుసరించింది. దీని ప్రకారమే టీజీపీఎస్సీ మెడికల్ బోర్డు, పోలీస్, గురుకుల బోర్డుల ద్వారా నిర్వహించిన పలు పోస్టులకు సంబంధించి అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లోనే 28,942 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందించింది. టీజీపీఎస్సీ కూడా నియామకాల విషయంలో వేగాన్ని పెంచింది. గతంలో పెండింగ్ లో ఉన్న గ్రూప్-4 ఫలితాలను విడుదల చేసింది. ఈ పోస్టులకు ప్రస్తుతం సర్టిఫికెట్ వెరిఫికేషన్ పక్రియ కొనసాగుతుంది. 1540 ఏఈ పోస్టులకు సంబంధించి ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తయింది. వ్యవసాయ, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో ఎంపికైన జాబితా విడుదలైంది. హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టుల పరీక్షలు పూర్తవగా, డివిజనల్ అకౌంట్స్ అధికారి (డిఏఓ) పరీక్షలు గత నెల 30 న ప్రారంభయ్యాయి. టెట్ పూర్తి చేసి 11,062 పోస్టులతో డీఎస్సీని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. నిరుద్యోగుల సమస్యలపై ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయానికి సరైన సమాధానం ఇచ్చే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి సర్కార్ వీలైనంత వేగంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. నాలుగైదు రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ వెలువడే అవకాశం ఉందని చెబుతున్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యలపై అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు అన్ని విషయాలను తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే నిరుద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలు ఆదేశించారు. గాంధీ ఆసుపత్రిలో విద్యార్థినేత మోతిలాల్ దీక్షపై ఆరా తీసిన ఆయన.. నిరుద్యోగుల విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించినట్లు సమాచారం. నిరుద్యోగుల సమస్యలు, జాబ్ క్యాలెండర్ విడుదల అంశాలపై పార్టీ విద్యార్థి, యువజన నాయకులతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు.

## ఇరు రాష్ట్రాల సిఎంల చర్చలు..స్వాగతించిన కోదండరామ్

హైదరాబాద్,విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల సీఎంలు చర్చించడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చర్చించేందుకు ఈనెల 6న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అవనున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై ప్రొఫెసర్ కోదండరాం సానుకూలంగా స్పందించారు. పదేండ్ల సమస్యలపై ఇరు రాష్ట్రాల ప్రజలు ఇప్పటికే ఏడుస్తున్నారని.. సమస్య ముగుస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రెండు రాష్ట్రాల ప్రజల తరపున చర్చ చేయడం మంచి పరిణామమని ప్రొఫెసర్ వెల్లడించారు. చంద్రబాబు ఏపీ ప్రజల ప్రతినిధిగా, రేవంత్ తెలంగాణ ప్రజల ప్రతినిధిగా సమస్యలపై చర్చిస్తారన్నారు. ముఖ్యమంత్రులు కలిసి మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవడం తప్ప వేరే మార్గమే లేదన్నారు. పబ్లిక్ రంగ సంస్థల ఆస్తుల పంపకం, నదీజలాలు, ఉద్యోగుల విభజన అంశాలపై ఒక పరిష్కారం దొరుకుతుందన్నారు. కలిసి మాట్లాడుకుంటే పదేండ్ల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గతంలో సీఎంలుగా ఉన్న కేసీఆర్, జగన్ కలిసి భోజనం చేశారు తప్ప ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించలేదని కోదండరాం విమర్శలు గుప్పించారు.

## భర్త వేధింపులకు భార్య ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్, నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీలో దారుణం చోటు చేసుకుంది. వివాహమై మూడు నెలలు కాకముందే భర్త ప్రవీణ్ వేధింపులకు తెరదీశాడు. దీంతో వేధింపులు తట్టుకోలేక మూడు అంతస్తుల బిల్డింగ్‌పై నుంచి దూకి మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వివాహం జరిగినప్పటి నుంచి తనను వేధింపులకు గురవుతున్నట్లు తల్లిదండ్రులకు బాధితురాలు చెప్పింది. వేధింపులు భరించలేక తల్లిదండ్రుల ఇంటికి సదరు మహిళ వెళ్లింది. కుటుంబ సభ్యులు నచ్చచెప్పి తిరిగి అత్తారింటికి పంపారు. తిరిగి భర్త ప్రవీణ్ దగ్గరకు వచ్చాక వేధింపుల తగ్గకపోగా మరింత తీవ్రతర మయ్యాయి. దీంతో వేధింపులు తట్టుకోలేక మూడో అంతస్తు పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. బిల్డింగ్ నుంచి దూకడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి నార్సింగి పోలీసులు చేరుకున్నారు. గాయాలపాలైన మహిళను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సరికావు...

న్యూఢిల్లీ : దేశంలో వైద్య కోర్సుల ప్రవేశ పరీక్ష (నీట్) ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉంది. పేపర్ లీక్‌లు, పరీక్ష వాయిదాలతో యూజీ, పీజీలలో అడ్మిషన్లు కోరే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మోడీ సర్కారుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, 'వన్ నేషన్, వన్ ఎగ్జామ్'గా తీసుకొచ్చిన ఈ నీట్ ఒక విఫల ప్రయోగమని మేధావులు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) చీఫ్‌నుటం, కమిటీని ఏర్పాటు చేయటం కొంత వరకు జరిగినా విలువైన విద్యార్థుల మోడీ ప్రభుత్వం వృథా చేసిందని మేధావులు అంటున్నారు. 'నీట్' విషయంలో మోడీ సర్కారు వైఫల్యం స్పష్టంగా కనబడుతున్నదని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. అయితే, మోడీ ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చేలా మీడియా తన వంతు కృషి చేస్తుందని పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాజకీయం నుంచి విద్య వరకు.. కేంద్రీకృతం చేయటానికి మోడీ ప్రభుత్వం ఇష్టపడదనీ, భారత్ విశాల దేశంలో ఈ విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని నిపుణులు చెబుతున్నారు. నీట్-యూజీ, జేఇఇ, యూజీసీ-నెట్, సీయూటీ వంటి వాటితో సహా 15 ప్రధాన పరీక్షలు దేశంలో నిర్వహించబడుతున్నాయి. ఆచరణాత్మకంగా ఈ పరీక్షలను నిర్వహించడానికి సంబంధించిన పనులన్నీ అవుట్‌సోర్సింగ్ ద్వారా నిర్వహించబడుతుంది. వారి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రయివేటు సర్వీస్ ప్రొవైడర్లు తమ సిబ్బందితో పరీక్షలను నిర్వహించడం, ఐటీ సిస్టమ్‌లు, క్యూఆర్ కోడ్-సంబంధిత పని అన్ని సాంకేతిక పనులు ఔట్‌సోర్ ద్వారా జరుగుతుంది. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక పరీక్షలైన వీటికి ఔట్‌సోర్సింగ్ సహాయం తీసుకుంటే లీక్‌కు దారులు తెరిచినట్టేనని మేధావులు అంటున్నారు.ఈ పరీక్షల బాధ్యతను ఎన్‌టిఎ చేపట్టక ముందు సీబీఇ, ఏఐసీటీఈ వంటి ప్రభుత్వ సంస్థలు ఈ పరీక్షలను నిర్వహించేవి. స్టేట్ సెలక్షన్ బోర్డ్‌ల వంటి వివిధ రాష్ట్ర స్థాయి పరీక్షల నిర్వహణలో, అలాగే రైల్వేలు, బ్యాంకుల వంటి రంగాల కోసం రిక్రూట్‌మెంట్‌లో కూడా ఔట్‌సోర్సింగ్‌లో పాల్గొన్న విశ్లేషకులు అంటున్నారు. నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో ఇప్పుడు కనిపిస్తున్న లోపాలు రాష్ట్రాలలో పదేపదే బయటపడ్డాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో ప్రచురించబడిన ఒక ఆంగ్ల వార్తా సంస్థ సమాచారం ప్రకారం.. గత ఐదేండ్లలో 15 సంవత్సరాలలో కనీసం 48 పేపర్ లీక్ కేసులు కనుగొనబడ్డాయి. ఈ లీక్‌లు సుమారు 1.2 లక్షల పోస్టులకు కనీసం 1.4 కోట్ల మంది దరఖాస్తుదారుల జీవితాలను ప్రభావితం చేశాయి.

కేంద్రీకృత పరీక్షలు ఎందుకు?

మోడీ పాలనలో గత కొన్నేండ్లుగా 'కేంద్రీకృత' వ్యవస్థ అంశం ఎక్కువగా వినబడుతోంది. పరీక్షల నిర్వహణకు కేంద్ర పరీక్షా ఏజెన్సీని కలిగి ఉండాలనే ఆలోచన కూడా మొదట 1990ల ప్రారంభంలో సూచించబడిందన్నది విశ్లేషకులు చెప్తున్నారు. కానీ, మోడీ ప్రభుత్వం జాతీయవాద శక్తిపై "ఒకే దేశం, ఒకటే వస్తువు" అనే భావజాలాన్ని వ్యాపింపజేయాలని, దానిని ప్రజలపై బలంగా రుద్దాలని చూస్తున్నారని అంటున్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్, వన్ రేషన్ కార్డు, హెల్త్ కార్డు జాబితాలో ఇందులో భాగమని వారు చెబుతున్నారు. అన్ని ప్రాంతీయ ఆకాంక్షలు, వైవిధ్యాలకు భిన్నంగా ఇలాంటి కేంద్రీకృత వ్యవస్థలు ఏ మాత్రమూ శ్రేయస్కరం కావని మేధావులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. వన్ నేషన్, వన్ ఎగ్జామ్ రాష్ట్రంలో విఫల ప్రయోగాలనీ, వీటితో మోడీ సర్కారు విద్యార్థులు, నిరుద్యోగులు, దేశ యువత భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు.

## మరోసారి టెట్ నిర్వహణకు నోటిఫికేషన్

అమరావతి,ఎపి రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మెగా డీఎస్సీ నిర్వహించే ముందే మరోసారి టెట్ నిర్వహణకు ఎపి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జూలై 2 నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. ఎపిలో 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీకి మెగా డిఎస్‌సి నిర్వహించనున్న సమయంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కు నోటిఫికేషన్ విడుదలైంది. ఆగస్టు 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరగనున్నాయి. ఆగస్టు 25న తుది కీ విడుదల చేసి.. 30న టెట్ ఫలితాలను ప్రకటిస్తారు. ఆన్‌లైన్ విధానంలో జరగనున్న ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలను

# ఇదేంటి వర్మ.. ఇలా షాకిచ్చారు.. బాబు హామీ ఏమైనట్లు?



అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఎమ్మెల్యేల కోట ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నిక జరుగుతోంది. ఆ రెండు స్థానాలకు టీడీపీ నుంచి సి.రామచంద్రయ్య, జనసేన నుంచి పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ పేర్లు ఖరారయ్యాయి. ఈ నేపథ్యంలో వర్మ సంగతేంటన్న ప్రశ్న వినిపిస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వర్మకు టీడీపీ షాకిచ్చింది.ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అఖండ విజయం సాధించింది. జనసేన పార్టీ అయితే వంద శాతం స్ట్రైక్ రేటుతో 21 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో గెలిచింది. ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిఠాపురంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. నేతలు కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ గెలుపు సాధ్యమైంది. పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపు కోసమైతే మూడు పార్టీల శ్రేణులు, పవన్ అభిమానులు తీవ్రంగా శ్రమించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వర్మకు టీడీపీ షాకిచ్చింది

ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది జనసేనాని పవన్ కల్యాణ్ కోసం సీటు త్యాగం చేసిన తెలుగుదేశం పార్టీ నేత ఎస్‌వీఎస్ఎన్ వర్మ గురించి. పిఠాపురంలో ఈసారి ఎలాగైనా విజయం సాధించాలన్న పట్టుదలతో ముందు నుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేసుకుంటున్న వర్మకు.... టీడీపీ ఊహించని షాక్' ఇచ్చింది. పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తారని... ఆయన విజయానికి సహకరించాలని తెలుగుదేశం అధిష్టానం వర్మకు ఎన్నికల ముందు స్పష్టం చేసింది. దీంతో వర్మ, ఆయన కేడర్ అయోమయంలో పడింది. ఇది జీర్ణించుకోలేని విషయమే అయినా... చంద్రబాబు సర్దిచెప్పడంతో చివరికి ఒప్పుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత పవన్ కల్యాణ్‌తో పిఠాపురంలో కలిసి పనిచేశారు వర్మ. తన కుటుంబ సభ్యులతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్‌ను కలుపుకొని కష్టపడ్డారు. పర్యటనలు, ప్రచార కార్యక్రమాలు. అధిష్టానం చెప్పినట్లే భారీ మెజారిటీతో పవన్ కల్యాణ్‌ను గెలిపించుకున్నారు. ఇలా సీటు త్యాగం చేసినందుకు అధినేత వర్మకు ఇబ్బంది లేకుండా చూస్తామని సాక్షాత్తు టీడీపీ చంద్రబాబు భరోసా ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక తొలి కూటమిలో ఎమ్మెల్సీ పదవి ఇచ్చి.. న్యాయం చేస్తామన్నారు. పిఠాపురంలో ఏమాత్రం గౌరవం తగ్గకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, ఏం జరిగింది.? ఎన్నికలు అయిపోయాయి. పిఠాపురంలో భారీ మెజారిటీతో గెలిచిన పవన్ కల్యాణ్... కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు తర్వాత చంద్రబాబంతటి స్థానం సంపాదించుకున్నారు. డిప్యూటీ సీఎం పదవితో పాటు ఐదు కీలక శాఖలకు మంత్రి అయ్యారు. మరి వర్మకి ఇచ్చిన హామీ ఏమైనట్లు..? ప్రభుత్వం ఏర్పాటయ్యాక మొదటి ప్రాధాన్యత కింద వర్మకి ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి ఎందుకు ఇవ్వలేదు. ఇలా అనేక ప్రశ్నలు వర్మ అనుచరులు, అభిమానుల నుంచి వ్యక్తం అవుతున్నాయి. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ పదవులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదలైంది. నేడు (జూలై 2) చివరి తేదీ. కాగా, రెండు స్థానాల్లో టీడీపీ నుంచి సీనియర్ నాయకులు సి.రామచంద్రయ్యకు, జనసేన నుంచి పవన్ కల్యాణ్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్‌కు అవకాశం లభించింది. వీరిద్దరు ఇవాళ నామినేషన్ వేశారు. ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కావడంతో పక్కాగా రామచంద్రయ్య, హరిప్రసాద్‌ల ఎన్నిక ఏకగ్రీవమయ్యే ఛాన్స్ ఉంది. ఎందుకంటే అసెంబ్లీలో వైసీపీ బలం 11 మాత్రమే. ఈ నేపథ్యంలో అన్ని త్యాగం చేసి పవన్ కల్యాణ్‌ను పిఠాపురంలో గెలిపించుకున్న వర్మకు అవకాశం దక్కకపోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పిఠాపురంలో మకాం వేసిన పవన్ కల్యాణే వర్మ వెనుక గోతులు తవ్వాడా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వర్మను పక్కనబెట్టి ఫిరాయింపుదారులకు తొలి విడతలో ప్రాధాన్యత ఇవ్వడమేంటన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. దీనికి జనసేన, టీడీపీ నుంచి ఏం సమాధానం వస్తుందో వేచి చూడాలి.కాగా, ఎమ్మెల్సీగా ఉన్న సి.రామచంద్రయ్య ఎన్నికల ముందు జగన్ ఓటమిని అంచనా వేసి.. వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన తెలుగుదేశం పార్టీలో చేరడంతో శాసనమండలిలో ఆయనపై అనర్హత వేటు వేశారు. ఇక, మరో రాయలసీమ నేత షేక్ మహ్మద్ ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి.. టీడీపీలో చేరారు. దీంతో ఆ రెండు స్థానాలకు ఇప్పుడు ఉప ఎన్నిక.

# చంద్రబాబు లేఖను స్వాగతించిన హరీష్ రావు

హైదరాబాద్,ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించడానికి లేఖ రాయడం సంతోషకర పరిణామమని ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్ట్‌ను ఏపీలో కలిపారన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఏడు మండలాలను ఏపీకి అప్పగించారన్నారు. దీనిపై రేవంత్ రెడ్డి చొరవ చూపాలని చంద్రబాబు అన్నారు. ఏడు మండలాలను తిరిగి తెలంగాణకు రప్పించడానికి ప్రయత్నం చేయాలన్నారు. దీన్నే మొదటి ఎజెండాగా పెట్టాలన్నారు. ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతనే మిగిలిన అంశాలపై ముందుకు వెళ్లాలని హరీష్ రావు అన్నారు. చంద్రబాబు అత్యంత శక్తి వంతుడని.. బీజేపీ, కేంద్ర ప్రభుత్వం ఆయన చేతిలోనే ఉన్నాయని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వం రెండు నెలల పెన్షన్ బకాయి పడిందన్నారు. పక్క రాష్ట్రంలో చంద్రబాబు పెన్షన్ పెంచితే.. మన సీఎం మాత్రం రెండు నెలలు బకాయి పడ్డారన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో ప్రభాకర్ అనే ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారని.. ఆయన ఆత్మహత్య చాలా హృదయ విదారకంగా ఉందన్నారు. రాష్ట్రంలో పరిస్థితికి ప్రభాకర్ ఆత్మహత్య నిదర్శనమన్నారు. ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని హరీష్ రావు అన్నారు. ఎమ్మార్వో, కలెక్టర్, ఎస్ఐ ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఏ ఒక్కరు పట్టించుకున్నా ప్రభాకర్ ప్రాణాలు దక్కేవన్నారు. బాధ్యుల పై కేసు పెట్టి అరెస్ట్ చేయాలని.. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని హరీష్ రావు అన్నారు.

# ప్రతిపక్షాలే టార్గెట్‌గా...

న్యూఢిల్లీ :లోక్‌సభలో ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన ప్రసంగాన్ని ఆసాంతం కొనసాగించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని మోడీ మంగళవారం సాయంత్రం లోక్‌సభలో బదులిస్తూ దాదాపు 2.10 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ ప్రసంగంలో కనీసం దేశంలోని కీలక అంశాలనూ ప్రస్తావించలేదు. దీంతో ప్రధాని ప్రసంగాన్ని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. నీట్, మణిపూర్, అగ్నిపథ్ వంటి ప్రజా సమస్యలపై మాట్లాడాలని డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా వారికి పరాజయం తప్పలేదని అన్నారు. ప్రజలు తమ పాలన, ట్రాక్ రికార్డు చూశారని తెలిపారు. తమ పదేండ్ల హయాంలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయట పడ్డారని అన్నారు. అవినీతిని ఏమాత్రం సహించకుండా పరిపాలన సాగిస్తున్నామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ దశాబ్దంలో భారత్ ఖ్యాతి పెరిగిందని వివరించారు. రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాలను వివరించారని, ఈ దిశగా తమ ప్రస్థానం సాగుతుందని స్పష్టం చేశారు. నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. లౌకికవాదం అంటే సామాజిక న్యాయం పాటించడమని చెప్పుకొచ్చారు. దేశ ప్రజలు తమపై భరోసా ఉంచారని అన్నారు. వికసిత్ భారత్‌తో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని అన్నారు. తమ ప్రభుత్వ పథకాలు సామాన్యులకు చేరుతున్నాయని చెప్పారు. పోటీ పరీక్షల్లో ప్రశ్నా పత్రాల లీకేజీల విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నా మని అన్నారు. నీట్ ప్రశ్నా పత్రం లీక్ చేసిన నిందితులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే చర్యలు తీసుకుంటా మన్నారు. ఓబీసీ వర్గాలను కాంగ్రెస్ దొంగలుగా చిత్రీకరిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాల మాటలు హిందువుల మనోభావాలను కించపరిచాయని అన్నారు.

ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకున్న ప్రతిపక్షాలు

ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగాన్ని విపక్షాల నిరసనల మధ్యే కొనసాగించారు. మణిపూర్, నీట్ అంశాలపై మాట్లాడాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మోడీ ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డు తగిలారు. వారిని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వారించారు. సభ్యులను వెల్‌లోకి పంపేలా ప్రతిపక్ష నేతలు వ్యవహరించడం సరైంది కాదని హితవు పలికారు. ప్రతిపక్షాలే లక్ష్యంగా ప్రధాని మోడీ మాట్లాడటంతో ఆయన మాట్లాడినంత సేపు మణిపూర్ మణిపూర్ అంటూ వారు నినాదాలు హోరెత్తించారు.

ఏపీ ప్రస్తావన

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ గురించి ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి క్లీన్ స్వీప్ చేసిందని పేర్కొన్నారు.

నిరవధిక వాయిదా..539 మంది సభ్యుల ప్రమాణ స్వీకారం

లోక్‌సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని నరేంద్ర మోడీ బదులిచ్చిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. జూన్ 24న ప్రారంభమైన 18వ లోక్‌సభ తొలి సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. ఈ సమా వేశాల్లో నీట్ వివాదం, మణిపూర్ అల్లర్లపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. మోడీ సర్కార్ లక్ష్యంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలతో విరుచుకుపడ్డారు. రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలను స్పీకర్




ఆదేశాలతో రికార్డుల నుంచి తొలగించినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ ప్రకటించడం పెను దుమారం రేపింది. తన వ్యాఖ్యలను పునరుద్ధరించాలని రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ చర్చను ప్రారంభించగా, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తొలి సమాధానం ఇచ్చారు.

వివిధ పార్టీలకు చెందిన 68 మంది సభ్యులు మాట్లాడారు. 18 గంటల పాటు తీర్మానంపై చర్చ జరిగింది. మొత్తం సభ ఏడు రోజుల పాటు జరగగా, 34 గంటల పాటు జరిగింది. 103 శాతం ఉత్పదకత నమోదు అయినట్టు స్పీకర్ ఓం బిర్లా తెలిపారు.

నూతన సభ్యుల ప్రమాణం

ఈ సెషన్‌లో తొలుత ప్రొటెం స్పీకర్‌గా నియమితులైన సీనియర్ ఎంపీ భర్తృహరి మహతాబ్ కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యులతో ప్రమాణం చేయించారు. జూన్ 24న లోక్‌సభ ప్రారంభం కాగా 24, 25 తేదీల్లో నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల్లో 539 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. జూన్ 26న లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా రెండో సారి ఎన్నికయ్యారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన మంత్రి వర్గ సభ్యులను సభకు పరిచయం చేశారు. జూన్ 27న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. అదే రోజు రాహుల్ గాంధీ లోక్‌సభ ప్రతిపక్షనేతగా నియమితులైనట్లు సభలో ప్రకటించారు.

80 సీట్లు గెలిచినా.. ఈవీఎంలను నమ్మను: అఖిలేశ్ యాదవ్

ఈవీఎంలను తమ పార్టీ నమ్మదని, ఒకవేళ ఉత్తరప్రదేశ్‌లో ఉన్న 80 స్థానాలను తమ పార్టీ గెలిచినా నమ్మదని సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్ యాదవ్ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఆ ఈవీఎంలను తొలగించే వరకూ తమ పోరాటం ఆగదని అన్నారు.ఎన్నికల వల్ల వర్గ రాజకీయాలకు తెరపడిందని తెలిపారు. తాజా ఫలితాలు ఇండియా కూటమికి బాధ్యతను అప్పగించాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం.. ఇండియా కూటమికి నైతిక విజయాన్ని అందించిందన్నారు. ఉద్యోగాలు ఇవ్వాలని మోదీ సర్కారుకు లేదని, అందుకే పేపర్ లీకేజీలు అవుతున్నట్లు ఆయన ఆరోపించారు. కుల గణన చేపట్టకుండా న్యాయం అందించలేమన్నారు. ఎన్నికల వేళ కొందరి పట్ల ప్రవర్తనా నియమావళి విషయంలో ఎన్నికల సంఘం ఉదాసీనంగా ఉన్నట్లు తెలిపారు.

# ములుగు జిల్లా పేరు మార్పునకు కసరత్తు

ములుగు,ములు జిల్లా పేరు మార్పుకు కసరత్తు మొదలైంది. ఆ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. తాజాగా ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ఒక అడుగు ముందుకు వేశారు. ములుగును సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే పక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి చొరవ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ పేరు మార్పుకు చర్యలు మొదలు పెట్టారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలలో వారి అభ్యంతరాలు, సూచనలు తెలియపర్చవచ్చని సూచించారు. హిందీ, ఇంగ్లీష్ తెలుగు మూడు భాషలలో వారి అభ్యంతరాలు తెలియపరచాలి సూచించారు. జిల్లాల విభజన సమయం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. 9 మండలాలతో కూడిన ఈ అడవుల జిల్లా ఓ చారిత్రక జిల్లాగా ఏర్పడింది. ఆరంభం నుండి ఈ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. కానీ పేరు మార్పు ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు. ఈ క్రమంలో బుధవారం గ్రామసభ అనంతరం ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. గెజిట్‌లో ములుగుకు జిల్లా సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోదముద్ర లభిస్తుంది. మేడారం సమ్మక్క సారక్క దేవతలు కొలువుదిరిన ఈ జిల్లాలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతుంది. యూనెస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయం కూడా ఈ జిల్లాలోనే ఉంది. సమ్మక్క సారక్క దేవతల పేరు చెప్పగానే ములుగు జిల్లా గుర్తుకొస్తుంది. కాబట్టి సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఈ జిల్లా పేరును మార్చాలని స్థానిక ప్రజలు అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మంత్రి సీతక్క చొరవతో ఎట్టకేలకు ఆ కల నెరవేరబోతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రైతు కుదేలు...

రాజమహేంద్రవరం : ఆయిల్‌పామ్ సాగు నష్టాల బాట పట్టింది. కేంద్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్‌పై దిగుమతి సుంకం రద్దు చేయడంతో ఈ పరిస్థితి. ఇతర దేశాల నుంచి ఆయిల్‌పామ్‌ను దిగుమతి చేసుకుంటుండడంతో ధరలు నేలచూపు చూస్తున్నాయి. 2022లో ఆయిల్‌పామ్ గెలలు టన్నుకు భిన్నంగా రూ.26,365 ధర లభించింది. 2023 జూన్‌లో 18,100 ధర వచ్చింది. తాజాగా టన్ను ధర రూ.13,180కి పడిపోయింది. ఇదే ధర కొనసాగితే ఎకరాకు రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూర్పుగోదావరి 4 జిల్లా19 మండలాల్లో 0,826 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోంది. అత్యధికంగా నల్లజర్లలో 10,490 ఎకరాల్లో, అత్యల్పంగా కడియం మండలంలో మూడు వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా ధరలు తిరోగమనంలో ఉండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం టన్నుకు రూ.20 వేలు ఇప్పించాలని కోరుతున్నారు.

గతంలో లాభాల బాట

జిల్లాలో పండిన ఆయిల్‌పామ్ గెల గానుగ ఆడించి, ముడి ఆయిల్‌ను పెద్దాపురం, నల్లజర్లలోని మిల్లులకు తరలిస్తారు. ఆయా మిల్లుల్లో ప్రతి నెలా సగటు ముడి చమురు నిష్పత్తి (ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో-ఒయిఆర్) ఆధారంగా అధికారులు, వ్యాపారుల కమిటీ ఆయిల్‌పామ్ గెలలకు ధర నిర్ణయిస్తుంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధంతో ఆ దేశాల నుంచి క్రూడ్ పామాయిల్ (సిపిఒ) దిగుమతి నిలిచిపోయింది. దేశీయంగా వంట నూనెలను ఉత్పత్తి చేసే కంపెనీలకు ముడిసరకు కొరత ఏర్పడింది. దేశీయ రైతుల నుంచి ఆయిల్‌పామ్ గెలలను ఆయా కంపెనీలు పోటీ పడి కొనుగోలు చేశాయి. 2022 మార్చిలో టన్నుకు రూ.21,940, ఏప్రిల్‌లో రూ.22,518, మేలో రూ.23,365, జూన్‌లో రూ.26 వేల వరకు ధర పలికింది.

కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణం

కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని రద్దు చేయడంతో గడిచిన రెండేళ్లుగా ఆయిల్‌పామ్ ధరపై తీవ్ర ప్రభావం పడుతోంది. 2020 సెప్టెంబరులో టన్ను ధర రూ.10,112 ఉంది. ఆ తర్వాత ధర క్రమేపీ పెరిగింది. 2021 జనవరిలో రూ.15,500, జూన్‌లో రూ.16,828 ధర లభించింది. 2022 చివరిలో బిజెపి ప్రభుత్వం క్రూడ్ పామాయిల్ దిగుమతిపై సుంకాన్ని 30 శాతం నుంచి 20 శాతం తగ్గించింది. తిరిగి కొన్ని నెలల వ్యవధిలోనే దిగుమతి సుంకాన్ని పూర్తిగా ఎత్తేసింది. దీంతో, ఆయిల్ కంపెనీలు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. దీంతో, దేశీయ మార్కెట్‌లో ఆయిల్‌పామ్ ధరలు పతనం అవుతున్నాయి.టన్నుకు కనీసం రూ.20 వేలు ఇవ్వాలి : పాతూరి సత్యనారాయణ, పామాయిల్ రైతు, అచ్చెన్నపాలెం, నల్లజర్ల మండలంఆయిల్‌పామ్ సాగు దాదాపుగా ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. టన్ను రూ.13,180 మించి కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ధరలు పెరగడంతో సాగు ఖర్చులు ఘననీయంగా పెరిగాయి. ఎకరా విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగుకు రూ.75 వేల వరకూ ఖర్చవుతోంది. ఓ వైపు దిగుబడి తగ్గిపోవడం, తిరిగి ధర లేకపోవడంతో పెట్టుబడి ఖర్చులు కూడా చేతికి అందలేదు. తనకు కనీసం రూ.20 వేలు ఇస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుంది.

## 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్(ట్రాఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషలిస్ట్) కొలువులు ఉన్నాయి.ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్‌ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

# 116 మంది ప్రాణాలు తీసిన భోలే బాబా బ్యాక్ గ్రౌండ్ ఇదేనట!



న్యూఢిల్లీ,ఇటీవల కాలంలో తొక్కిసలాట చోటు చేసుకొని భారీగా మరణాలు చోటు చేసుకున్న ఉదంతం ఇదే. దేశ వ్యాప్తంగా షాకింగ్ గా మారిన ఈ దుర్ఘటనలో అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. ఈ ఘోర ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు విపక్ష నేత రాహుల్ గాంధీ తదితర ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియజేసిన ఉదంతం నేపథ్యంలో ఎవరీ భోలే బాబా అన్నది ప్రశ్నగా మారింది. ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్ లోని సికంద్రరావు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ మహావిషాదానికి కారణం.. నిర్వాహకుల నిర్వాహణ లోపంగా చెప్పాలి. అయితే.. ఈ అధ్యాత్మిక కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరవుతారన్న సమాచారాన్నినిఘా వర్గాలు ఎందుకు గుర్తించలేదు? అందుకు తగ్గట్లు చర్యలు ఎందుకు తీసుకోలేదన్నది మరో ప్రశ్న.కడపటి వార్తల ప్రకారం తొక్కిసలాటలో 116 మంది ప్రాణాలు కోల్పోతే.. మరో 150 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మరణాలు మరిన్ని నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నారు. తీవ్ర గాయాలతో పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరణించిన వారిలో 108 మంది మహిళలు.. ఏడుగురు చిన్నారులు ఉన్నారు. గాయపడిన వారికి సకాలంలో చికిత్స అందేలా చూడాలని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేయటంతో పాటు.. తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని సందర్శిస్తుండటం తెలిసిందే. మరణించిన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారాన్ని ప్రకటించాయి.స్థానిక గురువు భోలే బాబా నారాయణ్ సాకర్ హరి గౌరవార్థం ప్రతి ఏటా పుల్రాయ్ గ్రామంలో శివారాధన జరగుతున్న సంగతి తెలిసిందే. ప్రతి ఏటా జరిగే ఈ కార్యక్రమానికి దాదాపు 20వేల మంది హాజరవుతారు. ఇంత భారీగా భక్తులు వస్తున్నప్పుడు.. సంబంధిత ప్రభుత్వ శాఖలు ఏం చేస్తున్నట్లు? అన్నది ప్రశ్న. దీనికి సమాధానం వెతికితే.. కార్యక్రమం జరిగిన టెంట్ లోపల నిర్వాహకులు తమ సొంత ఏర్పాట్లు చేస్తే.. టెంట్ బయట స్థానిక పోలీసుల భద్రత కల్పించారు.దాదాపు గంటన్నర పాటు సాగిన ఆధ్యాత్మిక బోధ అనంతరం తొక్కిసలాట చోటు చేసుకుంది. దీనికి ప్రధాన కారణం.. నిర్వాహకుల అతి మాత్రమేనని చెప్పాలి. తమ గురువు భోలే బాబా నారాయణ్ సాకర్ హరి కారు బయలుదేరే వరకు భక్తులు వెళ్లకుండా అట్టి పెట్టారు. అదే సమయంలో కార్యక్రమం ముగిసిన నేపథ్యంలో భక్తులు తిరిగి వెళ్లేందుకు ఒక్కసారిగా బయలుదేరారు. వీరిని ముందుకు కదలకుండా ఆపటం.. ఒత్తిడి ఎక్కువై.. వెనుకున్న భక్తులు ముందుకు తోయటం.. ఆ గందరగోళంలో ఒకరి మీద ఒకరు పడటం.. అది కాస్తా తీవ్ర తొక్కిసలాటకు కారణమై వందకు పైగా ప్రాణాలు పోయిన దుస్థితి. దీనికి తోడు వాహనం దగ్గరకు వెళుతున్న బాబా ఆశీస్సులకు ప్రయత్నం చేయటం.. ఆయన అడుగు వేసిన చోటి మట్టిని సేకరించాలన్న తపన తొక్కిసలాటకు కారణంగా చెబుతున్నారు.ఇంతకీ ఈ భోలే బాబా ఎవరు? అతడి బ్యాక్ గ్రౌండ్ ఏంటి? పూర్వ రంగంలో అతడేం చేశాడు? లాంటి అంశాల్లోకి వెళితే.. ఆసక్తికర అంశాలు వెలుగు చూస్తాయి. భోలే బాబా అలియాస్ అకా నారాయణ్ సాకర్ హరి ఉరఫ్ నారాయణ్ హరి యూపీలోని ఎటా జిల్లాలోని బహదూర్ నగరి గ్రామంలో పుట్టారు. అక్కడే చదువుకున్న అతను కాలేజీ చదవులు పూర్తి చేసిన తర్వాత ఇంటెలిజెన్స్ విభాగంలో పని చేశాడు.బాల్యంలో తండ్రితో కలిసి వ్యవసాయం చేసేవాడు. పాతికేళ్ల క్రితం ఉద్యోగం వదిలేసిన అతను ఆధ్యాత్మిక బాట పట్టినట్లుగా ప్రచారం చ్నేసకున్నాడు. తనకు గురువు అంటూ ఎవరూ లేరని చెప్పే ఇతడు.. సమాజహితం కోసమే తానీ మార్గాన్ని ఎంచుకున్నట్లుగా చెబుతాడు. భోలే బాబాకు వివిధ రాష్ట్రాల్లో బోలెడంతమంది భక్తులు ఉన్నారు.వారు నిర్వహించే కార్యక్రమాలకు భారీగా వాలంటీర్లు పాల్గొంటారు.ఆయన మీద నమ్మకం ఎంత? అన్న దానికి కొవిడ్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న రోజుల్లోనూ అతడు నిర్వహించే కార్యక్రమాలకు భారీగా భక్తులు హాజరయ్యేవారు. దీనిపై అప్పట్లో ఆందోళన వ్యక్తమయ్యేది. జాబ్ వదిలేసిన తర్వాత ఆధ్యాత్మిక మార్గం వైపు వెళ్లారు. తాజా తొక్కిసలాట అనంతరం బాబా కనిపించకుండా పోయారు. దాదాపు 80 వేల మంది భక్తులు హాజరవుతారన్న అంచనా ఉన్నప్పటికీ.. అంతకు మించి భక్తులు హాజరు కావటం.. దీనికి తగిన సదుపాయాలు కల్పించకపోవటం ఈ ఘోరానికి కారణంగా చెప్పక తప్పదు.

# దేశ జనాభాలో మోదీకి ఓటేసింది ఆరు శాతమే

న్యూఢిల్లీ,ఇంట్లో ఈగల మోత.. బయట పల్లకీల మోత అంటే ఇదేనేమో! అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ప్రధాని నరేంద్రమోదీని బీజేపీ నేతలు ఆకాశానికి ఎత్తేస్తుంటారు. మోదీ సైతం తాను దైవాంశ సంభూతుడినని, కారణజన్ముడనని చెప్పుకొన్నారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ఆయన మంగళవారం సమాధానం ఇస్తూ కూడా తమకు సీట్లు తగ్గిన విషయాన్ని చెప్పకుండా.. పదేళ్ల తమ పరిపాలనను చూసి ప్రజలు మూడోసారి పట్టంగట్టారని గొప్పగా చాటుకున్నారు. తాను సైతం భాగస్వామ్య పక్షాల ఓట్ల ఆధారంగా కొన్ని సీట్లు గెలుచుకున్నా.. భాగస్వామ్య పార్టీల ఓట్ల ఆధారంగా కాంగ్రెస్ సీట్లు పెంచుకున్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పరాన్నజీవి పార్టీ అని ఎకసెకాలాడారు.

ఎదురుదెబ్బలు ఊహించే మళ్లీ ఎన్డీయే ముచ్చట!

వాస్తవానికి లోక్‌సభ ఎన్నికలకు ముందే బీజేపీకి తగిలే ఎదురుదెబ్బలపై అవగాహనకు వచ్చే మోదీ తన పాత భాగస్వాములను దగ్గరకు తీశారనే అభిప్రాయాలు ఉన్నాయి.

అప్పటిదాకా పట్టించుకోని, పేరుకు ఎన్డీయే పక్షాలుగా ఉన్నవారిని దగ్గరకు తీసి, వారికి ప్రాధాన్యం ఇవ్వడం మొదలు పెట్టారని పలువురు గుర్తు చేస్తున్నారు. అదే సమయంలో ఇండియా కూటమి వ్యవస్థాపకుడైన బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను మరోసారి పల్టీ కొట్టించి ఎన్డీయేలో కలుపుకొన్నా.. చివరి నిమిషంలో ఏపీలో బలవంతంగా టీడీపీ, జనసేన కూటమిలోకి వెళ్లినా, అంతకు ముందే మహారాష్ట్రలో శివసేనను, ఎన్సీపీని చీల్చి.. ఈ చీలిక గ్రూపులతో కలిసి ప్రభుత్వంలోకి వచ్చినా అంతా ముందుజాగ్రత్త చర్యలేననే అభిప్రాయాలు ఉన్నాయి. ఉత్తరాదిలో భారీగా సీట్లు తగ్గబోతున్నాయని అర్థమయ్యే మోదీ, షా దక్షిణ భారతదేశంలో పాగా వేసేందుకు పక్కా ప్లాన్ ప్రకారం ప్రయత్నాలు చేశారని, ఆ క్రమంలోనే కర్ణాటక, తెలంగాణలో కొన్ని సీట్లు గెలవగలిగారని విశ్లేషకులు చెబుతున్నారు. ఇవి లేకపోతే మోదీ 3.0 వాస్తవరూపం దాల్చేదే



కాదని చెబుతున్నారు. ఇలాంటి సమయంలో మోదీని ప్రజాదరణ కలిగిన నేతగా ఎలా చెబుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

మోదీ ప్రజాదరణ కలిగిన నాయకుడేనా

మోదీ ప్రజాదరణ గురించి మాట్లాడితే పంచపాండవులు.. మంచం కోళ్లు సామెత గుర్తుకు వస్తున్నదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దేశంలో మోదీకి లేదా ఆయన పార్టీకి ఓటేసిన వారు ఎంతమందో తెలిస్తే.. ఈ 'ప్రజాదరణ' బెలూన్ ఠప్‌మని బద్దలైపోతుందని అంటున్నారు. భారతదేశ జనాభా 142,57,75,850. దేశంలోని మొత్తం రిజిస్టర్డ్ ఓటర్లు 96,88,21,926 మంది. 18వ లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 63,73,87,945 ఓట్లు పోలైతే.. మోదీకి లేదా మోదీ బొమ్మ పెట్టుకున్న బీజేపీకి వచ్చిన ఓట్లు 23,59,73,935. పోలైన ఓట్లలో మోదీకి వచ్చినవి 36.5%.మొత్తం ఓటర్లలో మోదీకి లభించిన మద్దతు 24.3 %. దీన్ని మొత్తం జనాభాతో పోల్చి చూసుకుంటే.. మోదీకి ఓటేసినవారు కేవలం ఆరుశాతమేనని విశ్లేషిస్తున్నారు. కేవలం ఆరు శాతం మంది దేశ జనాభా ఓటేసిన నేత అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ఎలా అవుతారన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో అరెస్టులు !



అమరావతి,టీడీపీ ఆఫీసుపై దాడి చేసిన జగన్ రెడ్డి అభిమానులను పోలీసులు అరెస్టు చేశారు. మూడు రోజులుగా సీసీ టీవీ ఫుటేజీని సేకరించి మొత్తం దాడుల్లో పాల్గొన్న వారి వివరాలను రెడీ చేసి అర్థరాత్రి నుంచి వారిని అరెస్టులు చేయడం. కొంత మందికి ముందుస్తుగా సమాచారం రావడంతో పారిపోయారు . అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. దొరికిన వారిని దొరికినట్లుగాఅరెస్టు చేస్తున్నారు. గుంటూరుకు చెందిన వారినే ఎక్కువగాఅరెస్టు చేస్తున్నారు. మూడేళ్ల కిందట జగన్‌ను ఏదో అన్నారని చెప్పి టీడీపీ ప్రధాన కార్యాలయంలో వైసీపీ మూకలు దాడి చేశారన్నారు. దేవినేని అవినాష్ , లేళ్ల అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డిల వారి ముఖ్య అనుచరులు ఈ దాడికి పాల్పడ్డారు. ముందే తెలిసిన పోలీసులు %ొ%దాడి జరిగే వరకూ ఆ వైపు కూడా రాలేదు. టీడీపీ ఆఫీసులో విధ్వంసం చేస్తూ ఓ ఎస్ఐ దొరికాడు కూడా. టీడీపీపై దాడి ఘటనలో సాదాసీదా కేసులు పెట్టారు. కనీస విచారణ చేయలేదు. నిందితుల్ని పట్టుకోలేదు. కానీ సీసీ ఫుటేజీలో నిందితులు అడ్డంగా దొరికిపోయారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం రావడంతో ఆ కేసులో కదలిక వచ్చింది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. వారు టీడీపీ ఆఫీసుకు వచ్చి సీసీ ఫుటేజీ నిందితులను గుర్తించి అరెస్టులు చేశారు. ఈ దాడి తాడేపల్లి ప్యాలెస్ డైరక్షన్ లో జరిగిందన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు విచారణలో అసలు కోణాన్ని వెలుగులోకి తెచ్చే అవకాశం ఉంది. వారం రోజుల్లో టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## రెండు ఎమ్మెల్సీ స్థానాలకు 12న ఎన్నికలు

అమరావతి, ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నికలకు మంగళవారం కూటమి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ తరుఫున, మాజీ మంత్రి రామచంద్రయ్య జనసేన తరుఫున హరిప్రసాద్ నామినేషన్లు వేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న సి. రామచంద్రయ్య, షేక్ మహ్మద్ ఇక్బాల్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. వీరిలో ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయగా రామచంద్రయ్యపై అనర్హత వేటు పడింది. దీంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఈనెల 12న ఉప ఎన్నిక జరుగనుంది. జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉన్న పి. హరిప్రసాద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. శాసనసభలో ఎన్డీయే కూటమికి ఉన్న సంఖ్యాబలం చూస్తే ఎమ్మెల్సీలుగా వారిద్దరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం లాంఛనమేనని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి.

# కేసీఆర్ జగన్ ల మీద ఎందుకు సానుభూతి లేదు ?



హైదరాబాద్,ఇది చాలా చిన్న ప్రశ్నగా అనిపించే పెద్ద ప్రశ్న. జవాబు చెప్పడం చాలా కష్టం. కానీ అదే సమయంలో సులువు. ఇది ఆయా పార్టీలను అభిమానించే వారికి తెలుసు. అలాగే ఆయా పార్టీల తీరు తెన్నులను అధినేతల పోకడలను చూస్తున్న వారికి కూడా తెలుసు. కానీ జవాబు తెలిసినా అధినేతలకు చెప్పే వారు లేరా లేరా వారికి కూడా తెలుసు అని మౌనం వహిస్తున్నారా అన్నదే అసలు చర్చ.ఇదిలా ఉంటే ఏపీలో జగన్ దారుణంగా ఓటమి పాలు అయ్యారు. తెలంగాణలో కేసీఅర్ ఆరు నెలల క్రితం అసెంబ్లీలో ఓటమి ఎదుర్కొన్నారు. తాజాగా ఎంపీ ఎన్నికల్లో జీరో నంబర్ కి పడిపోయారు. మరి ఈ ఇద్దరు నేతలూ సామాన్యులు కాదు. ఒకనాడు కాలానికి ఎదురొడ్డి నిలిచిన నేతలు. ఇపుడు పరాజితులు.ముందుగా కేసీఆర్ గురించి తీసుకుంటే తెలంగాణా రాష్ట్రం అన్న కలను నెరవేర్చారు. అది రాదు అనుకున్న వేళ దాన్ని తెచ్చి తానేంటో చూపించారు. సకల జనుల సమ్మెని చేయించి అందరినీ తన వైపునకు తిప్పుకుని తెలంగాణ అంటే కేసీఅర్ అన్నట్లుగా మారారు. దాంతో తప్పనిసరి పరిస్థితులలో సోనియాగాంధీ తెలంగాణను రాష్ట్రంగా ప్రకటించాల్సి వచ్చింది. అలా జాతీయ స్థాయిలో కేంద్రాన్ని కదలించి మరీ తెలంగాణాను కేసీఆర్ తీసుకుని వచ్చారు. తెలంగాణా ఉద్యమంలో అన్ని సంఘాల మద్దతు కేసీఆర్ కి లభించింది. అలా అందరి వాడుగా ఆయన ముందు వరసలో ఉన్నారు. కీర్తించబడ్డారు.అదే ఊపులో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బొటా బొటీ మెజారిటీతో గెలిచి తెలంగాణాకు మొదటి సీఎం గా కేసీఆర్ రికార్డు సృష్టించారు. ఆనాడు అర్బన్ లో గెలవకున్నా రూరల్ సెక్టార్ లో గెలిచి కేసీఆర్ అధికారాన్ని సొంతం చేసుకున్నారు. ఇక అధికారంలోకి వచ్చిన తరువాత తనదైన ముద్రతో పాలన చేశారు కేసీఅర్. అసలు తెలంగాణాలో ప్రతిపక్షాలు అన్నవి లేకుండా చేశారు. తనకు తిరుగులేనట్లుగా సీఎం పదవిని కేసీఆర్ అనుభవించారు.ఇక 2018లో జరిగిన తెలంగాణా ఎన్నికల్లో కేసీఅర్ కు చంద్రబాబు పోటీ చేయడం బాగా కలసివచ్చింది అని చెప్పాలి. అంతే కాదు కాంగ్రెస్ తో టీడీపీ పొత్తు పెట్టుకున్న తరువాత కేసీఆర్ కి సరైన ఆయుధం దొరికింది. దాంతో మళ్లీ తెలంగాణాను కాంగ్రెస్ పార్టీ ఆంధ్రాలో కలుపుతోందని కేసీఆర్ ఆనాడు ఎన్నికల స్లోగన్ అందుకున్నారు. అది భావోద్వేగాలను తెలంగాణాలో రేపింది.దాంతో కేసీఆర్ ఆ ఎన్నికల్లో బంపర్ మెజారిటీని సాధించి రెండోసారి కూడా సీఎం అయిపోయారు. అయితే పదేళ్ల పాలన తరువాత 2023లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ ఆయన పార్టీ బొక్కా బోర్లా పడ్డారు. కేవలం 37 శాతం ఓటల్తుఒ 39 మంది ఎమ్మెల్యేలు మాత్రమే బీఆర్ఎస్ తరఫున గెలిచారు. అదే పరాభవం అనుకుంటే 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అయితే ఒక్క ఎంపీ సీటూ బీఆర్ఎస్ కి దక్కలేదు. ఇక బీఆర్ఎస్ కి ఓటు షేర్ కేవలం 17 శాతమే లభించింది. అంటే ఆరు నెలల తేడాతో 20 శాతం ఓటింగ్ పోయింది అన్న మాట.ఇంత జరిగిన తరువాత కూడా కేసీఆర్ మీద కానీ కేటీఆర్ బీఆర్ఎస్ మీద కానీ ఎందుకు ఎందుకు సానుభూతి లేదు అంటే కేసీఆర్ ఫార్మ్ హౌజ్ కే పరిమితం కావడం ఆయన ప్రజలతో మమేకం కాకపోవడం అన్న విమర్శలు ఉన్నాయి. ఇక గద్దర్ వంటి ప్రజా గాయకులను దూరం పెట్టడం కోదండరాం లాంటి ప్రజా నాయకులను దూరం చేసుకోవడం ఇలా తెలంగాణా ఉద్యమంలో తన వెంట ఉన్న వారిని అందరినీ దూరం పెట్టి పూర్తిగా కుటుంబ పాలన చేశారు అన్న చెడ్డ పేరు తెచ్చుకున్నారు.తండ్రీ కొడుకులే బీఆర్ఎస్ అంటే అన్న అర్థం వచ్చేలా ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాగే కూతురు, మేనల్లుడు మొత్తం కేసీఅర్ ఫ్యామిలీగానే పాలన సాగిపోయింది అన్న కామెంట్స్ వచ్చిపడ్డాయి. అదే సమయంలో ప్రజల దగ్గరకు పార్టీని తీసుకుని వెళ్ళి కేసీఆర్ పాలన మీద ఉద్యమించిన రేవన్ రెడ్డి కష్టానికి తగిన ఫలం లభించింది. కాంగ్రెస్ కి 40 శాతం ఓటు షేర్ తో 64 సీట్లు గెలించింది.ఇక రేవంత్ రెడ్డి గెలిచిన తరువాత వివిధ శాఖలను సంబంధించి శ్వేత పత్రాలను ప్రతీ రోజూ రిలీజ్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలన తీరుని ప్రజల సాక్షిగా ఆయన సాధికారికంగా ఎండగట్టారు. దాంతో కేసీఆర్ పదేళ్ల పాలనలో ఏమి చేశారో ప్రజలకు పూర్తిగా అర్థం అయింది అంటున్నారు.ఇక ఏపీ విషయానికి వస్తే వైఎస్ జగన్ వైఎస్సార్ మరణాంతరం వెలుగులోకి వచ్చారు ఓదార్పు యాత్రకు సోనియా గాంధీ అనుమతి ఇవ్వలేదని సొంతంగా పార్టీ పెట్టి జైలుకు కూడా వెళ్లారు. అలా అక్రమ ఆస్తుల కేసులో పదహారు నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. దాంతో 2014 ఎన్నికల్లో 67 అసెంబ్లీ సీట్లు వైసీపీకి సాధించి పెట్టి అధికారానికి చాలా దగ్గరగా వచ్చారు.ఇక 2019 ఎన్నికల ముందు రెండేళ్ళ పాటు పాదయాత్ర చేసి జనంతో పాటే అన్నట్లుగా తిరిగారు. అలా 50 శాతం ఓటు షేర్ తో 151 సీట్లతో భారీ ఎత్తున ప్రజాదరణను చూరగొని అధికారంలోకి వచ్చారు జగన్. ఇలా చూస్తే గిర్రున అయిదేళ్ళ కాలం తిరిగేసరికి 2024 ఎన్నికల్లో వైసీపీ పార్టీతో పాటుగా జగన్ బొక్కబోర్లా పడ్డారు. చావు తప్పి కన్ను లొట్టబోయినట్లుగా కేవలం 11 ఎమ్మెల్యే సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.ఇక అధికారంలోకి జగన్ వచ్చాక ప్రజలము మెప్పించేలా పాలన చేయకుండా అప్పులు చేసి బటన్ నొక్కుతూ సంక్షేమం అంటూ ముందుకు పోయారు. ఎవరి సలహాలు అసలు వినకుండా జగన్ సొంత నిర్ణయాలతోనే పాలన చేశారు. తన సొంత మీడియాకు ప్రభుత్వం ద్వారానే సాలరీస్ ఇచ్చారన్న ఆరోపణలూ ఎదుర్కొన్నారు.ఆఖరుకు ఎమ్మెల్యేలను సైతం కలవకుండా నేను బటన్ నొక్కుతున్నాను ఓట్లు పడతాయని భ్రమించారు. ఇక విపక్షం మీద ఇష్టం వచ్చినట్లుగా కేసులు పెడుతూ వేధింపులకు గురి చేశారు. రోడ్లు వేయకుండా అభివృద్ధి అన్నది చేయకుండా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసారని ఘాటు విమర్శలు ఎదుర్కొన్నారు.రాజకీయ అనుభవం లేని సజ్జల రామక్రిష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, ఉన్నతధికారి ధనుంజయ్ రెడ్డిని పెట్టుకుని బయటకు రాకుండా ఇంట్లోనే ఉంటూ అక్కడే ఆఫీస్ పెట్టి అంతా అయిదేళ్ళ పాలన చేశారు. ఏకంగా 986 మందిని సెక్యూరిటీగా పెట్టుకుని రాష్ట్రమంతా తన ఎస్టేట్ గా పాలన చేస్తున్న జగన్ విధానాలను నిరసిస్తూ ప్రజలు అంతా గట్టిగా బుద్ధి చెప్పారు అని అంటున్నారు.అందువల్లనే ఇపుడు అసలు ఎక్కడా ఏ మాత్రం సానుభూతి రావడం లేదు అని అంటున్నారు. పార్టీ క్యాడర్ కి సైతం ఏమీ చేయకుండా పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని అంటున్నారు. ఆఖరుకు తన సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా 250 కోట్ల రూపాయల పనులకు బిల్లుకు చెల్లించకుండా పోవడం అంటే అది పరాకాష్ట అని అంటున్నారు. దీనిని బట్టి క్యాడర్ కి జగన్ ఏమి చేసినట్లు అని ప్రశ్నిస్తున్నారు.సీఎం హోదాలో జగన్ అనుకుంటే 250 కోట్లు బిల్లులు క్లియర్ చేయుడమొక లెక్కా అని అంటున్నారు.2.66 కోట్ల రూపాయలను పంచిన సీఎం సొంత నియోజకవర్గంలో బిల్లులు మాత్రం క్లియర్ చేయలేదు అని అంటున్నారు. ఇక తల్లిని చెల్లిని పక్కన పెట్టి అంతా తానే అయి నా బొమ్మ చూస్తే ఓట్లు వేస్తారు అని అనుకుంటూ భ్రమలలో ఉన్న జగన్ కి దిమ్మ తిరిగే తీర్పుతో జనాలు గుణపాఠం చెప్పారు అని అంటున్నారు. రాజకీయ అనుభవ లేమి అహంకారంతో చేసిన పాలన వల్లనే జగన్ కి సానుభూతి దక్కడం లేదు అని అంటున్నారు.

# మహిళలకు ఉచిత బస్సు.. జీతాలు ఇవ్వలేక పంజాబ్ ఆర్టీసీ



పాటియాలా: పంజాబ్‌లో ప్రభుత్వ బస్సుల్లో మహిళా ప్రయాణం (ఉచిత బస్ పథకం) సౌకర్యం కల్పించిన విషయం. 2021 ఏప్రిల్‌లో అమరిందర్ సింగ్ ప్రభుత్వం ఆ స్కీమ్‌ను ప్రారంభించింది. ఆ స్కీమ్ వల్ల పంజాబీ మహిళలు కొంత లాభపడ్డారు. ప్రభుత్వ బస్సుల్లోనే పేద మహిళా ప్రయాణిస్తున్నారు. తక్కువ ఆదాయం ఉన్న మహిళలు ఉచితంగా ట్రావెల్ చేస్తున్నారు. కానీ పెప్సు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్(పీఆర్టీసీ) తీవ్ర నష్టాల్లో ఉంది. ఆ సంస్థ ఆదాయానికి గండిపడింది.మరో వైపు ఆ సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన 250 కోట్లు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రభుత్వం బకాయిలు చెల్లించలేకపోవటంతో.. పీఆర్టీసీ తమ ఉద్యోగులకు జీతాలు, పెన్షలు ఇవ్వలేకపోతున్నాయి. బకాయిలు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అనేక మార్లు లేఖలు రాసినట్లు పీఆర్టీసీ అధికారులు తెలిపారు. నిజానికి రూల్స్ ప్రకారం ప్రతి నెలా బకాయిలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుందని పీఆర్టీసీ అధికారి చెప్పారు.మహిళ'కు ప్రభుత్వ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని గ'త కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టింది. రియంబర్స్‌మెంట్ రూపంలో ప్రతి రోజు ప్రభుత్వం పీఆర్టీసీకి కోటి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో రీయంబర్స్‌మెంట్ ఆలస్యమైంది. దీనితో పీఆర్టీసీ ఆర్థికంగా బలహీన పడింది. ఫ్రీ బస్సు స్కీమ్ సక్సెస్ అయిన నేపథ్యంలో ఆ స్కీమ్‌ను కొనసాగించనున్నట్లు ఆర్థిక మంత్రి హర్‌పాల్ చీమా ఇటీవల తెలిపారు. ఆ సర్వీసులను కొనసాగించేందుకు 450 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కానీ బకాయిలు రిలీజ్ కాకపోవడం వల్ల ఆర్టీసీ ఉద్యోగులు, పెన్షనర్లు జీతాల కోసం సృష్టించారు.

# పంద్రాగస్టుకు మనకు మూడు వందే భారత్ స్లీపర్లు

హైదరాబాద్,వందే భారత్ సిరీస్ లో భాగంగా ఇప్పటికే ఏసీ ఛైర్ కార్ ట్రైన్లు అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. గడిచిన కొంతకాలంగా ఊరిస్తున్న వందే భారత్ స్లీపర్ ట్రైన్లు మరో నెలలో పట్టాలు ఎక్కనున్నాయి. దీనికి సంబంధించిన తుది కసరత్తు ఇప్పుడు జరుగుతోంది. నిజానికి సార్వత్రిక ఎన్నికలకు కాస్త ముందుగా ఈ స్లీపర్ ట్రైన్లను అందుబాటులోకి తీసుకురావాలని భావించారు. కానీ.. సాధ్యం కాలేదు.పంద్రాగస్టు వేళ కొత్తగా తీసుకొచ్చే వందే భారత్ స్లీపర్ ట్రైన్లలో మూడింటిని తెలుగు రాష్ట్రాల్లో పరుగులు తీసేలా ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే కాచిగూడ – బెంగళూరు, సికింద్రాబాద్ – విశాఖ – సికింద్రాబాద్, సికింద్రాబాద్ – తిరుపతి – సికింద్రాబాద్ ఛైర్ కార్ ట్రైన్లు నడుస్తున్న సంగతి తెలిసిందే. ఒక్క కాచిగూడ – బెంగళూరు – కాచిగూడ ట్రైన్ మాత్రమే ఎనిమిది బోగీలతో నడుస్తుంటే.. మిగిలిన రెండు రైళ్లు మాత్రం పదహారు బోగీలతో నడుస్తోంది.కొత్తగా తీసుకురానున్న స్లీపర్ వందే భారత్ విషయానికి వస్తే.. ఈ మూడు రైళ్లలో రెండు రైళ్లు పూర్తిగా తెలుగు రాష్ట్రాల్లో పరుగులు తీస్తుండగా.. మరొకటి మాత్రం మహారాష్ట్రలోనూ పరుగులు తీయనుంది. అత్యంత రద్దీ రూట్లుగా చెప్పే కాచిగూడ – తిరుపతి, కాచిగూడ – విశాఖపట్నం, సికింద్రాబాద్ – పుణే రూట్లలో తిప్పాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త స్లీపర్ వందే భారత్ స్లీపర్లను పదహారు బోగీలతో



నడపనున్నారు.వందే భారత్ ఛైర్ కార్ల మాదిరి కాకుండా.. ఈ స్లీపర్ క్లాస్ ట్రైన్ ను ఏసీ.. నాన్ ఏసీ కోచ్ లతో నడపనున్నారు. దీంతో.. వందే భారత్ ఛైర్ కార్ ట్రైన్ల మాదిరి ఖరీదుతో కాకుండా.. సామాన్యులు సైతం ప్రయాణించేందుకు వీలుగా టికెట్ ధరలు ఉండొచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక.. ట్రైన్ టైమింగ్స్.. టికెట్ల రేట్లు.. ఏయే స్టాపుల్లో ట్రైన్ ఆగుతుందన్న వివరాలు మాత్రం వెల్లడి కావాల్సి ఉంది. ఏమైనా.. మొదటి వరుసలో మూడు రైళ్లు తెలుగు రాష్ట్రాలకు దక్కటం సంతోషించాల్సిన అంశంగా చెప్పక తప్పదు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com